ఆంధ్ర సచిత్ర వారపత్రికలో
క్రొత్త మార్పులు గమనించారా?
మీ కుటుంబంలో ప్రతి ఒక్కరు
చదువదగినవి కథలు.
విశేషాలు ఎన్నో ఉన్నాయి !!
తప్పకుండా వెంటనే కనివండి.

ఆంధ్రపత్రిక

Regd. No. M 1118 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 50 : సంచిక 213

బుధవారం 6-11-1963 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

కవిరాజ్ ఎస్. ఎన్. సేన్ వారి
సిద్ధమకరధ్వజ
కవిరాజ్ ఎస్. ఎన్. సేన్ ఫార్మసీ
ప్రైవేట్ లిమిటెడ్.
18/1, 19 లోయర్ చిత్పూర్ రోడ్,
కలకత్తా - 1.

జపాన్ ప్రధాని ఇకేడాపై హత్యా ప్రయత్నం విఫలం

ఉత్తర జపాన్‌లోని కొరియామా నగరంలో దుస్సంఘటన

10 అంగుళాల కత్తితో వున్న యువకుని అరెస్టు

టోక్యో, నవంబరు 5:

జపాను ప్రధాని శ్రీ హయాటో ఇకేడాపై ఇవ్వాళ్ళ హత్యా ప్రయత్నం జరిగింది. ఉత్తరజపాన్‌లోని కొరియామా పట్టణంలో ఎవరో ఆయన్ను కత్తితో పొడవడానికి ప్రయత్నించారు శ్రీ ఇకేడకు ఎటువంటి ప్రమాదము జరగలేదు. ఆయన సురక్షితంగా వున్నారు.

ఈ సందర్భంలో పోలీసులు టకాహో ఇషిమోటా అన్న కుర్రవాణ్ని అరెస్టు చేశారు.

కొరియామా నగరంలో ప్రసంగించడానికి గాను ప్రధాని శ్రీ ఇకేడా వచ్చారు. ఆయన ప్రసంగం పూర్తి అయినతర్వాత ఇషిమోటా 10 అంగుళాల పొడుగుగల ఒక కత్తితోను ఒక దరఖాస్తుతోను ఆయనను సమీపించాడు.

ఆ కుర్రవాడు ఆ కత్తితో ప్రధానమంత్రిని పొడిచిన సందర్భంలో ఒక పోలీసు భటునికి గాయం అయింది. శ్రీ ఇకేడాకు ఎటువంటి ప్రమాదము జరగలేదు.

ఆ కుర్రవాడు తెచ్చిన దరఖాస్తు వెత్తురుతో వ్రాయబడివుంది. అందులో అతను దేశంలోని రాజ్యాంగాన్ని మార్చవలసిందని, కమ్యూనిస్టులకు వ్యతిరేకంగావుండే ప్రభుత్వాన్ని వెంటనే ఏర్పాటుచేయవలసిందని కోరాడు.

ఏ. ఐ. సి. సి. లో స్వల్ప దుమారం

మాట్లాడటానికి అవకాశం ఇవ్వనందుకు బజాజ్ నిరసన

జైపూర్, నవంబర్ 5: పార్లమెంటు సభ్యుడు శ్రీ కమలనయన్ బజాజ్ ప్రజాస్వామ్య, సామ్యవాదాలను గురించిన ప్రకటనపై ప్రసంగించటానికి అవకాశం దొరకనందుకు నిరసనసూచకంగా తమ స్థానంనుంచి వెళ్ళిపోయారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య మాట్లాడుతూ సభ్యుని వివరణలు తనకు అందాయనీ. కాని మాట్లాడేందుకుమాత్రం అవకాశం లభిస్తుందని హామీ ఇవ్వలేనని తెలియజేశారు. వాటిని యితర వివరణలను, ప్రదేశ్ కాంగ్రెస్, భారతకాంగ్రెస్ సభ్యుల అభిప్రాయ సేకరణకుగాను పంపుతానన్నారు.

దీనిపై శ్రీ బజాజ్ కోపంగా 'నేనిక్కడ కూర్చున్నందువల్ల ప్రయోజనమేమిటి?' అని అడిగారు. తరువాత నిరసన తెలుపుతూ ప్రతిపక్షనేతలమంచి నిష్క్రమించారు.

డా॥ రాధాకృష్ణన్‌తో తులసిగిరి చర్చలు

ఖాట్మండు, నవంబర్ 5: నేపాల్ ప్రధాని డా. తులసిగిరి నేటి ఉదయం భారత రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్‌ను కలుసుకొని వారితో అరగంటసేపు చర్చించారు.

డా. రాధాకృష్ణన్, నేపాల్ నాయకులమధ్య సమావేశాలలో ఇది రెండవది. నిన్నసాయంత్రం రాష్ట్రపతి, రాజు శ్రీ మహేంద్ర చర్చలు జరిపారు. వారు చర్చించిన విషయాలను అధికారులు ప్రకటించలేదు. నిన్నరాత్రి విందునమయంలో నేపాల్‌రాజు శ్రీ మహేంద్ర నేపాల్ అభివృద్ధికి, సంక్షేమకార్యక్రమాలకు భారత్ ఇస్తున్న సహాయానికి కృతజ్ఞతలు తెల్పారు. నేపాల్‌కు భారతఆర్థిక సహాయం కొనసాగుతుందని రాష్ట్రపతి హామీ యిచ్చారు. ఈ మాటలవల్ల రాష్ట్రపతి, నేపాల్ రాజులు చర్చించిన విషయాలివే కావచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు.

రాజు నిన్నరాత్రి మాట్లాడుతూ "భారత్‌లోని వివిధ విద్యాసంస్థల్లో మా విద్యార్థులు చదువుకోవటానికి అనేక సౌకర్యాలు కల్గిస్తున్నందుకు భారత్‌కు కృతజ్ఞులం" అన్నారు.

నేపాల్ అభ్యుదయానికి, వివిధ ప్రాజెక్టుల అభివృద్ధికి భారతప్రభుత్వం చూపుతున్న ఆసక్తి, యిస్తున్న సహాయాలకు కూడా వారు కృతజ్ఞత తెల్పారు.

భారత్ - నేపాల్ స్నేహానుబంధాలు

ఉభయదేశాల కృషికి శ్రీ మహేంద్ర విజ్ఞప్తి

రాష్ట్రపతికి విందు: భారత్ చేస్తున్న కృషిపై డా॥ రాధాకృష్ణన్ వివరణ

ఖాట్మండు, నవంబర్ 5:

నేపాల్, భారతదేశాలమధ్య వృద్ధిచెందుతున్న స్నేహసంబంధాలను దృఢతరంచేయటానికి ఉభయదేశాలు కృషి చేయగలవనే విశ్వాసాన్ని గతరాత్రి నేపాల్ రాజు మహేంద్ర ప్రకటించారు.

రాజదంపతులు రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్ గౌరవార్థం ఏర్పాటుచేసిన విందులో ప్రసంగిస్తూ రాజు శ్రీ మహేంద్ర, భారత రాష్ట్రపతి పర్యటన ఉభయదేశాల స్నేహసంబంధాలను దృఢతరం చేయగలదన్నారు.

డా. రాధాకృష్ణన్ మాట్లాడుతూ భారత్ నేపాల్‌పట్ల సంపూర్ణ సహకార, స్నేహవాంఛతోనే వున్నదని, నేపాల్ శ్రేయస్సుకు తమ సహకారం అవసరమైనంతవరకు అందుతుందని తెలియాలని, ప్రభుత్వం సామర్థ్యంతో పని చేయాలని, అవినీతిని నిర్మూలించాలని, ప్రజలందరికీ సమానావకాశాలు నివ్వాలని ఉద్బోధించారు.

తర్వాత రాష్ట్రపతి రాజభవనంలో రాజును కలుసుకుని వారితోకలిసి జేపీటిని సేవించారు. అటుపైన పశుపతినాథ్ దేవాలయాన్ని సందర్శించారు. అచట ప్రత్యేక పూజలు జరిపించారు.

సోదరులు, మంత్రులు, దౌత్యవర్గాల అధిపతులు, ఉన్నత పౌర, సైనికాధికారులు ఉన్నారు.

రాష్ట్రపతికి కుడివైపున రాజు, ఎడమవైపున రాణి కూర్చున్నారు.

నేటి మధ్యాహ్నం రాష్ట్రపతికి పౌరసన్మానం జరుపబడింది. రాష్ట్రపతి సన్మానానికి సమాధానంచెబుతూ దేశానికి సారథ్యం వహించేవారికి తమ గమ్యం ఏమిటో స్పష్టంగా తెలియాలని, ప్రభుత్వం సామర్థ్యంతో పని చేయాలని, అవినీతిని నిర్మూలించాలని, ప్రజలందరికీ సమానావకాశాలు నివ్వాలని ఉద్బోధించారు.

కార్పొరేషన్ ముందు గుడిసెల్లో వుండేవారి ప్రదర్శనం

గుంపులనుచెదరగొట్టటంలో 12 మందికి గాయాలు

హైదరాబాద్, నవంబర్ 5: కార్పొరేషన్ ఆవరణలో నిన్న గుడిసెల్లో వుండేవారి ప్రదర్శనమునుపోలీసులు చెదరగొట్టడములో ఒక స్త్రీతో సహా 12 మంది గాయపడ్డారు. బాగా గాయపడిన ఆ స్త్రీని ఉస్మానియా ఆస్పత్రికి చేర్చారు.

గుంపులను వెనుకకు త్రోశారు. ఈ నినాదాలరద్దీ అంతా కవున్సిల్ హాల్లోకి వినబడుతూనే వుంది. గుడిసెల్లో నివసించే అమాయకులను పోలీసులు లాఠీఛార్జి చేసినట్లు శ్రీ సులాన్ సలాహుద్దీన్ అవైసీ ఆరోపించారు. ఒకేసారి అనేక మంది లేచి నిలబడినందున మేయరు సమావేశాన్ని వాయిదా వేశారు.

తరువాత మేయర్ కార్యాలయంలో జరిగిన చర్చలలో శ్రీయుతులు కె. సీతయ్యగుప్త, యం. ఎ. రషీద్, యం. యం. హాషీం, టి. అంజయ్య, వేషనల్ హాట్స్ యూనియన్ కార్యదర్శి శ్రీ జి. వెంకటస్వామి పాల్గొన్నారు.

గుడిసెల నిర్మూలన గూర్చి కార్పొరేషన్ ఒక విధానమును రూపొందించేదాకా పూల్‌బాగ్‌లోని గుడిసెలవారికి ఇచ్చిన స్టేని శాశ్వతము చేయాలని యూనియన్ నాయకులు మేయరుతో చెప్పారు.

సేదవారిపై జబర్దస్తీగా చర్య తీసుకోవడము తమ ఉద్దేశ్యముగాదని ఉద్యమ నాయకులతో మాట్లాడిన తరువాతపూల్‌బాగ్‌లోని గుడిసెలవారిని కదలకుండా 'స్టే' పొడిగింపు ఇచ్చినట్లు కమిషనర్ శ్రీ అజిత్ సింగ్ తెలియజేశారు. శ్రీయుతులు హాషీం, యం. ఎ. రషీద్ కె సీతయ్యగుప్త, జి. వెంకటస్వామి, టి. అంజయ్య గుడిసెల నిర్మూలనను మూడురోజులు నిలుపుచేయ గోరుతూవున్న పత్రంమీద సంతకము చేసినట్లుఆయనచెప్పారు. ఆ పత్రముతో తమకు నిమిత్తములేదని, పరిస్థితులు చేయిమించి పోకుండావుండే నిమిత్తము ఆ పత్రము ఉద్యమం తయారు చేయబడినట్లు శ్రీ హాషీం, శ్రీ రషీద్‌లు అన్నారు. ఆ సమయంలో కమిషనర్ వెళ్ళిపోయారు. తరువాత మేయరు ప్రదర్శకుల సమావేశములో మాట్లాడటానికి వెళ్లారు.

కార్పొరేషన్ తరఫున గూర్చిన జి. ఓ. ను చర్చించుటకు ఏర్పాటైన ప్రత్యేక సమావేశము గుడిసెలవారి ప్రదర్శనమువలన అర్ధంతరముగా ఆగిపోయింది. గంటన్నర తరువాత మరల సమావేశమైనప్పుడు గుడిసెలలో వుండేవారిపై లాఠీఛార్జి జరిపినందుకు పోలీసు చర్యను విమర్శిస్తూ ఒక తీర్మానమును ఆమోదించారు. తీర్మానమును ప్రీ జగ్‌జీవన్ వర్డ్ జైస్వాల్ ప్రతిపాదించారు. అంతకుపూర్వము జి. ఓ. ను చర్చించే సమావేశానికి మేయరు అధ్యక్షత వహించకూడదని శ్రీ సులాన్ సలాహుద్దీన్ అవైసీ తెలిపిన ఆక్షేపణను మేయరు త్రోసివేశారు.

పూల్‌బాగ్‌లో మునిసిపల్ కార్యాలయాలను నిర్మించాలనికార్పొరేషన్ నిశ్చయించినట్లు ప్రత్యేక సమావేశములోకమిషనర్ చెప్పారు. సికింద్రాబాద్ డివిజన్ కార్యాలయమునకు ప్రత్యేకంగా భవనము తయారు అవుతోంది.



రాజస్థాన్ రాజధాని జైపూర్‌లో జరిగిన బ్రహ్మాండమైన కాంగ్రెస్ ఊరేగింపు దృశ్యం: కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య, ప్రధాని నెహ్రూ, శ్రీమతి ఇందిరాగాంధీ ప్రభృతులు పాల్గొన్నారు.



అఖిలభారతకాంగ్రెస్‌సంఘ సమావేశవేదికపై భారీపరిశ్రమలమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం, ప్రధాని నెహ్రూ ముచ్చటిస్తున్న చిత్రం.

తూర్పు జర్మనీలో అమెరికన్ సైనిక శకటాల అటకాయింపు

దారికిఅడ్డంగారష్యాసాయుధవాహనాలు: అమెరికా సైనిక విన్యాసాలు వాయిదా

బెర్లిన్, నవంబరు 5: తూర్పు జర్మనీ మీదుగా పశ్చిమ బెర్లిన్‌కు పోతున్న అమెరికన్ సైనిక పార్శ్వవాహిన్ని రష్యాసైనికులు అటకాయించడమేగాక, ఇదు సాయుధ శకటాలతో నిన్న ఆ పార్శ్వవాహిన్ని ముందుకు కదలకుండా నిల్చి వుంచుతున్నారు.

ఇవ్వాళ్ళఉదయం రెండు రష్యన్ సైనిక సాయుధ శకటాలువచ్చి అమెరికన్ సైనిక పార్శ్వవాహం వెనుకకట్టున మూడుగజాల దూరంలో తిష్టవేశాయి. అంతకుముందు అర్ధరాత్రి వేళనే, కొన్ని శకటాలు అక్కడకు వచ్చి, అమెరికన్ శకటాలముందు నిలబడి దారిఇవ్వకుండా అడ్డంగా నిలబడ్డాయి.

అయితే పౌరశకటాలు రకపౌకలకు ఇందువల్ల ఎటువంటి అవరోధమూలేకుండా జాగ్రత్తలు తీసుకోబడినాయి.

ఇవ్వాళ్ళ ఈఅటకాయింపు కారణంగా, అమెరికన్ సైన్యాల విన్యాసాలు, వాయిదా పడ్డాయి.

ఉపరాష్ట్రపతి

బొంబాయి, నవంబర్ 4: ఉపరాష్ట్రపతి డా. జకీర్‌హుస్సేన్ నేడు ఒక ప్రత్యేకవిమానంలో ఢిల్లీనుండి ఇచ్చటకు వచ్చారు. వారు మహారాష్ట్రలో 6 రోజులు పర్యటిస్తారు. విమానాశ్రయంలో వారికి మహారాష్ట్ర అంతరిక్ష వ్యవహారంమంత్రి శ్రీ పి.కె. సావంత్, మేయర్ శ్రీ ఇ. బందూక్‌వాలా స్వాగతమిచ్చారు.

డా. జకీర్‌హుస్సేన్ నేటి సాయంత్రం నాసిక్ వెళ్లారు.

బడుగు దేశాలలో సమాజాభివృద్ధి

సమితి సంఘంలో భారత ప్రతినిధి సూచనలు: తీర్మానం

ఐక్యరాజ్యసమితి, నవంబరు 5: 1970 నాటికి సాధించవలసిన లక్ష్యప్రమాణాలను నిర్ణయించి, బడుగు దేశాల సామాజికాభివృద్ధికి తగు కార్యక్రమాలను రూపొందించవలసిందిగా భారత దేశం నిన్న సమితి సామాజిక సంఘాన్ని అర్థించింది.

భారత ప్రతినిధి శ్రీ ఎం. ఆర్. షెర్వాని ఇందుకు సంబంధించిన ఒక తీర్మానాన్ని ఈ సంఘంలో ప్రతిపాదించారు.

ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న దేశాలను పరిశ్రమలలో సాధించదలచుకున్న లక్ష్యప్రమాణాలు ఏమిటో చెప్పవలసిందిగాకోరాలని, ఆ లక్ష్యాలను చేరడానికి విదేశీసహాయం ఎంత కావలసి వుంటుందో గూడా ఆ దేశాలు తెలియజేయాలని సమితి కోరాలని భారత్ సూచించింది.

ఈ రాజ్యాలు పంపిన ప్రతిపాదనలను పురస్కరించుకొని, సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ థాంట్ 1965 నాటికి సమితి తాలూకు ఆర్థిక సాంఘిక మండలికి ఒక కార్యక్రమాన్ని సమర్పించాలని గూడా ఈ తీర్మానం కోరుతున్నది.

ఇట్లా ఒక వ్యవధిని పెట్టుకొని కార్యక్రమాలను నిర్ణయించుకొనడంవల్ల, అమలు జరపడంవల్ల, బడుగు దేశాలలో సమాజాభివృద్ధి చేసినంతం కావడానికి ఆస్కారం లభిస్తుందని, అంతేగాక బాగా అభివృద్ధిచెందివున్న దేశాలు, ఈ బడుగుదేశాలకు ఈ విషయంలో చేయగల సహాయంపై తగు నిర్ణయాలు చేసుకోగల వీలుగూడా ఏర్పడుతుందని ఈ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ భారత ప్రతినిధి శ్రీ షెర్వాని వివరించారు.

తాత్కాలిక రాజ్యాంగం: తాత్కాలిక ప్రభుత్వం

సైగాన్, నవంబర్ 5: దక్షిణ వియత్నాంలో తాత్కాలిక రాజ్యాంగాన్ని, తాత్కాలిక ప్రభుత్వాన్ని అమలులోకి తెచ్చినట్లు నేడు అధికారికంగా ప్రకటించబడింది.

ఈ కొత్త ప్రభుత్వాన్ని తాను గుర్తిస్తున్నట్లు మలయా నేడు ప్రకటించింది.

గ్రామీణ విశ్వవిద్యాలయం

వచ్చేఏడాది ప్రారంభం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 4: రాజేంద్రనగర్‌లో గ్రామీణ విశ్వవిద్యాలయం వచ్చే విద్యాసంవత్సరం నుంచి ప్రారంభ మవుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఎ. బలరామరెడ్డి ఇవాళ తెలియజేశారు. ఈ గ్రామీణ విశ్వవిద్యాలయానికి 2 కోట్ల 25 లక్షలు ఖర్చు అవుతుంది.

"గ్రామీణ విశ్వవిద్యాలయం బిల్లు ప్రస్తుతము సమష్టి పరిశీలక సంఘం ఎదుట ఉంది. ఈసారి శాసనసభ సమావేశంలో పట్టం అవుతుంది. ఈ విశ్వవిద్యాలయం నిమిత్తం తొలియ ప్రణాళికలో 1 కోటి 50 లక్షలు ఖర్చు చేయాలని అనుకుంటున్నాం. ఈ విశ్వవిద్యాలయానికి ప్రత్యేక అధికారిగా వ్యవసాయశాఖ ఉపకార్యదర్శి శ్రీ ఎం. శ్రీరాములును నియమించాం. విశ్వవిద్యాలయానికి కావలసిన భవనాల నిర్మాణం వగైరా ప్రాథమికమైన పనుల విషయంలో ఆయన వెంటనే చర్యలు తీసుకుంటారు. విశ్వవిద్యాలయం వచ్చే జులైనుంచీ ప్రారంభ మవుతున్నప్పటికీ, 1964 సంవత్సరారంభంలోపే ప్రిన్సిపాల్‌ను, రిజిస్ట్రారును, ఇంకా ఇతర సిబ్బందిని నియమించడం జరుగుతుంది. పౌర్దునిధి క్రింద అభించిన మొత్తం నుండి ఈ విశ్వవిద్యాలయానికి మొదటివాయిదా క్రింద కేంద్ర ప్రభుత్వం రు. 25 లక్షలు మంజూరు చేసింది" అని శ్రీ బలరామిరెడ్డి వివరించారు.

అగ్రియాల పట్వారీ రిట్ పిటిషన్

హైకోర్టు అనుమతి

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 4: ఆంధ్రప్రదేశ్ ఉత్తరుగుండు పెద్దపేటవంటూ అగ్రియాల గ్రామం పట్వారీ శ్రీ అగ్రియాల నారాయణరెడ్డి సమర్పించిన రిట్ పిటిషనును ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ జస్టిస్ బసిరెడ్డి అనుమతించారు. శ్రీ నారాయణరెడ్డి తమ పదవిని శ్రీ వెంకటేశ్వరరావుకు అప్పగించాలని ఆదేశిస్తూ షాద్‌నగర్ తాసిల్దార్ ఉత్తర్వు లిచ్చారు. వాటిని భాయపరుస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశా లిచ్చింది. ఈ గ్రామం మహబూబ్‌నగర్ జిల్లాలో షాద్‌నగర్ తాలూకాలో ఉన్నది.

ఏర్పాటు తరువాత శ్రీ ఎస్. వి. కొండప్ప, శ్రీ డి. లక్ష్మీకాంతం వాదించారు.

ఢిల్లీకి నెహ్రూ ఆగమనం

న్యూఢిల్లీ, నవంబర్ 5: జయపూర్‌లో అఖిలభారత కాంగ్రెస్ సంఘ సమావేశంలో పాల్గొని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నేడ ఇచ్చటికి చేరుకొన్నారు.

ధూమపాన ఆవారం

విందులో ధూమపానం తగునా!



ధూమపానమునకు బహూకరించుటకు మంచి ఆహ్లాదకరమైనవి
పనామా

మర్యాదైన విందులయందు ధూమపానం తగనాడు నిషేధం కాదు. ప్రతిస్థానమందును సిగరెట్ గాని, బీడీదెపాత్రగాని వుంచబడిన యడల మీరు నిరాటంకంగా ధూమపానం చేయవచ్చును. బీడీదెపాత్ర ఉంచబడనప్పుడున్ను, సిగరెట్లు అందరికీ పంచబడనప్పుడున్ను మీ స్వంత సిగరెట్ ముట్టించకుండుట మంచి మర్యాద.



ప్రత్యేక సంస్కరణ కర్తలు:
గోల్డన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్,
బొంబాయి-56.

భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో గొప్ప జాతీయ సంస్థ

ఆంధ్రసచిత్రవారపత్రిక
15-11-'63
దీపావళి ప్రత్యేక సంచిక
★ మూడు బహుమతి కథలు
★ 'సరాగమాల' శీర్షికలో పోటీ [15 బహుమతులు]
★ 'తారావళి'
★ దీపావళి కథ, వ్యాసాలు
★ ప్రత్యేకమైన కార్టూన్‌లు
★ ఒక బొమ్మలకథ ప్రారంభం
ఇవి కాక సినిమా, సీరియల్ కథలు, మామూలు శీర్షికలు అన్నీ మొత్తం
92 పేజీలు : : వెల: 25 న. పై

* వర్గ ప్రకటనలు *

పుస్తకములు

తెలుగులో కొత్త కాటేజీ ఇండస్ట్రీస్‌పుస్తకం దీనిలో వివిధ చిన్న తరహా లాభసాటి పరిశ్రమలు వివరింపబడ్డవి. 854 పేజీలు. రు. 13/- ఇంగ్లీషులో రు. 12-50 పోస్టేజి రు. 1-61
COTTAGE INDUSTRY (AN-15)
P.B. 1262 Jumna Road, Delhi.

భారత విమానదళమునకు వైమానికుల ఎన్నిక

భారత విమానదళములో వైమానికులను చేర్చుకొనుటకై అభ్యర్థులను యెంచుకొనబడును.

వయస్సు: వైమానికుడుగా చేర్చుకొను నాటికి అభ్యర్థి 17 నుండి 20 సంవత్సరములమధ్య వయస్సులో వుండవలెను.

అర్హతలు: మెట్రిక్యులేషన్ లేక దానికి సమానమైన పరీక్ష పూర్తి చేసియుండవలెను. పాంకతిక వృత్తులకు సైన్సు, మేథమేటిక్స్ చదిని వుండవలెను. గ్రూప్ V వృత్తులకు మెట్రిక్యులేషన్ పరీక్ష కానివారిని తీసికొను విషయము ఆలోచింపబడును.

శరీరక స్థాయి: ఎత్తు 5 అడుగులు అంతకు పైన; 30" పైబడిన ఛాతీ కొలత; విస్తరించిన 32" ఉండవలెను. బరువు 105 పౌనులకు తక్కువ ఉండరాదు. చూపు, వినికి, శరీర ఆరోగ్యస్థితి సాధారణ స్థాయిలో వుండవలెను.

అభ్యర్థుల ఎన్నిక: రిక్రూటింగ్ ఆఫీసరుచే ఇవ్వబడు తగుమైన పరీక్షలందు వెగ్గటపై ఆధారపడి యుండును.

అర్హులైన అభ్యర్థులు తమ స్వంతఖర్చుమీద స్వయముగా ఎయిర్‌ఫోర్స్ రిక్రూటింగ్ ఆఫీసు, నెం I, ట్రాన్సిట్ క్యాంపు రిక్రూటింగ్ వింగ్, ఎయిర్‌ఫోర్స్ స్టేషన్, బీగంపేట, వద్ద ప్రతి సోమవారము ఉదయము 7-30 గంటలకు ఈ క్రింద తెలిపిన ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావలెను.

(i) ఎడ్యుకేషనల్ సర్టిఫికెట్ (మెట్రిక్/ఐ.ఎస్.ఎస్.సి./ఎస్.ఎస్.సి.)

(ii) గజటెడ్ ఆఫీసరు, హెడ్ మాస్టరు, లేక స్వీపులచే నంతకుము గల కేరక్టరు సర్టిఫికేటు, గడచిన ఆరు నెలలోగా పొందినది.

అభ్యర్థులను ఈక్రింది ప్రదేశములోకూడా రిక్రూటుచేయబడును/ఇంటర్వ్యూ చేయబడును.

ఎంప్లాయిమెంటు ఎక్సుచేంజి ఆఫీసు, పిలాని, తేది 9 నవంబరు 1963 ఉదయము 10 గంటలకు.

అభ్యర్థులను పూర్తిగా విడుదల చేయుటకు ముందు సికిందరాబాద్ (బీగంపేట) లో వారి ఖర్చుతో, యింటర్వ్యూలకు, మెడికల్ పరీక్షలకు కనీసము 4 లేక 5 దినములు వుండవలసి వస్తుంది. కాబట్టి యీ కాలమంతా అభ్యర్థులు తమ భోజన నివాస వసతులు తామే యేర్పాటు చేసికొనవలెను.

మద్రాసు వార్తలు

తాంబరం తెలుగుబడి వార్షికోత్సవం

మద్రాస్, నవంబర్ 5: ముఖ్యమంత్రి శ్రీ యం. భక్తవత్సలం తాంబరం తెలుగు ప్రాథమిక పాఠశాల ప్రథమ వార్షికోత్సవమునకు అధ్యక్షత వహిస్తూ ప్రతివారు రెండు మూడు భాషలను అభ్యసించాలని, సాధ్యమైనంతవరకు పిల్లలకు మాతృభాషలోనే బోధనకు మద్రాస్ ప్రభుత్వము నిశ్చయించిందని చెప్పారు. ముఖ్యమంత్రి పాఠశాల నూతన భవనమునకు ప్రారంభోత్సవముకూడా చేశారు.

తాంబరం తెలుగు సారస్వత, సాంస్కృతిక సంఘం అధ్యక్షులు శ్రీ కామాక్షీరావు స్వాగతము చెప్పారు. కరస్పాండెంటు శ్రీ మాధవ రెడ్డి నివేదిక సమర్పించారు. తరువాత శ్రీ చంద్రకాంత మొదలియార్, క్రయిస్త్రవ కళాశాల తెలుగు విభాగము అధిపతి శ్రీ ఫ్రాన్సిస్ హుట్టాడారు. కార్యదర్శి శ్రీ బాలిరెడ్డి వందన సమర్పణ చేశారు. పాఠశాల బాలికలచే వివోద కార్యక్రమం జరిగింది.

సీమెంటుబస్తాల స్వాధీనం

మద్రాస్, నవంబరు 4: నగర పోలీసులు గత నాలుగురోజుల్లో సక్రమమైన పర్మిట్ లేని 26 బస్తాల సీమెంటును స్వాధీనము చేసుకున్నారు. ఈ సందర్భమున సైదాపేట, బాలాజీసింగ్ వీధితోవుండే మురుగేశన్ (26) అనేవారిని నిర్బంధములోకి తీసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

లండన్‌నుండి పత్రికారచయితల రాక

మద్రాసు, నవంబరు 5: కేంద్రప్రభుత్వ ఆహ్వానంపై ప్రస్తుతము దేశంలో పర్యటిస్తున్న 'నానిటీ ఫెయిర్' పత్రిక తాలూకు రచయితల బృందము సోమవారమునాడు హైదరాబాద్‌నుంచి ఇక్కడికి వచ్చారు. ఈ బృందములో పైపత్రిక సంపాదకురాలు కుమారి ఫిల్లిప్ బెటికూడా వున్నారు. వీరు రెండురోజులుండి బొంబాయి వెడతారు.

వివాహం

మద్రాసు, నవంబరు 5: రాజమండ్రి వాస్తవ్యులు డాక్టర్ కె. యల్. నరసింహారావు తమ కుమార్తె చి॥ సౌ॥ విజయలక్ష్మిని చింతలపూడి వాస్తవ్యులు శ్రీ టి. రామమూర్తిగారి ద్వితీయకుమారుడు చి॥ రామకృష్ణారావుకు ఇచ్చి రాజమండ్రి, నాగవరపు వారి సత్రంలో వివాహం జరిపించారు. బంధువులు, మిత్రులు వలువురువచ్చి వధూవరులను ఆశీర్వదించారు.

సహకార నూలుమిల్లుల ప్రతినిధుల సభ నవంబరు 15, 16 తేదీల్లో

(ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 3 :దేశంలోని సహకార నూలుమిల్లుల ప్రతినిధులు నవంబరు 15, 16 తేదీలలో బొంబాయిలో సమావేశ మవుతారని చీరాల సహకార నూలుమిల్లుల కంపెనీ అధ్యక్షుడు శ్రీ ప్రగడ కోటయ్య ప్రకటించారు. వారు సహకార నూలుమిల్లుల తాలూకు అఖిలభారత సమాఖ్యను వెలకొల్పే సమస్యను పరిశీలిస్తారు. సమాఖ్య సహకార నూలుమిల్లుల సమస్యలను పరిష్కరిస్తుంది.

సహకార నూలుమిల్లుల సమస్యలను గురించి ప్రస్తావిస్తూ శ్రీ కోటయ్య ఇలా అన్నారు:

అఖిలభారత చేనేతమండలి విధించిన సామాన్య మార్గాల ననుసరించి సహకార నూలుమిల్లుల వాటా ధనంలో చాలా భాగాన్ని నేత పనివారి సహకార సంఘాలు, నేత పనివారు ఇవ్వాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వాలు 51 శాతాన్ని పెట్టుబడి పెడుతున్నాయి. కాని, నేత పనివారు ఆర్థికంగా వెనుకబడి ఉన్నందున వారి సహకార సంఘాలు సమయానికి తమ కూర్పులకు పాటుపడాలి. అందువల్ల అనుకున్న విధంగా నిలుపుదల స్థాపించుటకు జాప్యమవుతుంది. రాష్ట్ర ప్రభుత్వాలు తమ వాటాను 75 శాతానికి పెంచాలని ఆంధ్ర చేనేత పనివారి సంఘం రాష్ట్ర కేంద్రప్రభుత్వాలకు విజ్ఞప్తిచేసింది.

ఈ మిల్లులు ఎదుర్కొంటున్న మరో సమస్య పెట్టుబడి బుణాలు. ఈ మిల్లులకు పెట్టుబడి పెట్టే సమస్యను రిజర్వుబ్యాంకు పరిశీలించటం అవసరం.

నూలుమిల్లు పరిశ్రమలో వెనుకబడిన ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలకు సాంకేతిక సౌకర్యం అవసరం. అందువల్ల కేంద్ర ప్రభుత్వం నూలు మిల్లులను నడిపించటానికి ఉన్నత సాంకేతిక నిపుణులను నియమించాలి.

క్రీడారంగం

డేవిస్ కప్ టెన్నిస్:

5-0 మ్యాచీలతో అమెరికా విజయం: భారత్ ఓటమి

ఆర్. కృష్ణన్‌పై మెకెన్లీ గెలుపు

బొంబాయి, నవంబర్ 4: ఇక్కడ సి. సి. ఐ. కోర్టువద్ద జరిగిన అంతరమండల డేవిస్ కప్ ఫైనల్‌లో అమెరికా 5-0 మ్యాచీలతో భారత్‌పై ఘనవిజయం సాధించింది.

ఆర్. కృష్ణన్, సి. ఆర్. మెకెన్లీలు ఈ అంతరమండల ఫైనల్ స్థాయికి అర్హమైన రీతిలో పటిష్ఠమయిన స్ట్రోకులతో గొప్పఆటను ప్రదర్శించారు. అమెరికన్ ఆటగాడు 10-8, 6-8, 6-2, 2-6, 6-0 గేములతో గెలుపొందారు.

కృష్ణన్, మాచి పోగొట్టుకున్నప్పటికీ, ప్రపంచంలోని అగ్రేసర అమెచూర్ ఆటగాళ్ళలో తనకున్న స్థానాన్ని నిలుపుకో గలిగారు.

మొదటిరోజున రెండు సింగిల్సుమాచీలను సరసరి గేములతోను, రెండవరోజు డబుల్సు మ్యాచిని గెలుచుకొని ఛాలెంజ్ కౌంటులో ప్రవేశించిన అమెరికా యిప్పుడు మొత్తం అయిదు మ్యాచీలను కైవసం చేసుకున్నది.

రాల్‌స్టన్‌కు వేళ్లు వాచినందువల్ల ఆయన స్థానానికి అడిన మార్టిన్ రీసెన్, నేడు మొదటి మ్యాచిలో స్పేనిష్ రాల్‌ను 3-1 సెట్లతో ఓడించి అమెరికా ఆధిక్యాన్ని 4-0 తీసుకొని పోయారు. కృష్ణన్‌పై మెకెన్లీ విజయం 5-0 ఆధిక్యాన్ని భర్తీచేసింది.

కృష్ణన్ నేడు అడినవిధంగా మొదటిరోజున ఆడివున్నట్లయితే రాల్‌స్టన్‌తో ఆడిన నరసరి సింగిల్స్ మ్యాచిని ఓడిపోయివుండేవారు కాదు. ఒరోజున అయిన చాలా తక్కువ స్థాయిలో ఆడిన ఆటలోకూడా ఆయనకు విజయం చేకూరింది.

మెకెన్లీపై నేను స్వల్పంగా నిలుపుదల పొందినే ఆడారు. మొదటిసెట్టులో మెకెన్లీ సర్వీసుకు ఆ ప్రతిభులుకాకుండా నిలువగలిగి ఉన్నట్లయితే కృష్ణన్ నేడు గెలిచివుండేవారు. ఆసెట్టు పోవటం దురదృష్టం. ఆఖరున మెకెన్లీ ఎక్కువ వేగంతోను ధాటీగాను ఆడి గెలుపు చేజార్చారు.

నేడు కృష్ణన్ ప్రదర్శించిన ఆట, నిన్న డబుల్సులో ప్రేమ్‌జిత్‌లాల్, జైదీప్ ముఖర్జీలు చూపిన ప్రతిఘటనను చూస్తే భారతదేశం 0-5 మ్యాచీలలో ఒడిపోవలసినంత చేతకాని దేశంకాదని బోధపడుతుంది.

హైదరాబాద్ బీహార్ జట్లు పోటీ డ్రా

రోవర్స్‌కప్ ఫుట్‌బాల్

బొంబాయి, నవంబరు 4: నేడిక్కడ కూపరేజీవద్ద జరిగిన రోవర్స్‌కప్ ఫుట్‌బాల్ టూర్నమెంట్ రెండవసారిలో హైదరాబాద్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్, బీహార్ పోలీస్‌జట్లు చెరొక గోలు సాధించటంవల్ల మ్యాచి డ్రా అయింది.

రంగన్నకు ఉత్తమ అథ్లెట్ ట్రాఫీ

కడపజిల్లా పోలీస్ వార్షిక క్రీడోత్సవాలు

కడప, నవంబరు 4: నిన్న యిక్కడ జరిగిన కడపజిల్లా పోలీస్ వార్షిక క్రీడోత్సవాలలో రంగన్న (పి. సి. 474) ఉత్తమ అథ్లెట్‌గా నిర్ణయింపబడ్డారు.

సాయుధ రిజర్వుపోలీసులకు ఉద్దేశించబడిన టీమ్ ఛాంపియన్ షిప్‌షీల్డును మూడవ పటాలం గెల్చుకున్నది. తాలూకా పోలీసులకు కేటాయించబడిన యిదేరకమైన షీల్డును 'సి' సర్కిల్ పోలీస్‌స్టేషన్ సాధించింది.

పోలీస్ పెరేడ్ మైదానంవద్ద జరిగిన ఈ వార్షిక క్రీడలకు కలెక్టర్ శ్రీ వి. నందరేశన్ అధ్యక్షత వహించారు.

శ్రీమతి మీనాకుమార్ బహుమతులు వంచిపెట్టారు.

ఫలితాలు: జంఖానా ఈవెంట్‌పాల్ దేవరాజ్, పార్టనర్ (1) వెంకటరావు, పార్టనర్ (2) వి. నందరేశన్ పార్టనర్.

డి. పి. ఒ. స్టాఫ్ రేస్: ఉమామహేశ్వర్ (1) హుస్సేన్‌భా; (2) రివాల్వర్ షూటింగ్ డి. రామయ్య; (1) కె. ఎస్. గిరి; (2) ఇన్ స్ట్రెక్టర్ల రేసు-గోపాలస్వామి, (1) కె. ఎస్. గిరి; (2) మ్యూజికల్ ఛైయిర్స్-కాంతమ్మ (1), తారమ్మ(2), హేమ(3); టగ్‌ఆఫ్ వార్-(ఏ-క్లా): మూడవ పటాలం (1), రెండవ పటాలం (2); టగ్ ఆఫ్ వార్ (తాలూకా)-పి. సర్కిల్ (1), ఎఫ్ సర్కిల్ (2); 1500 మీటర్ల రేసు-ఆర్. వెంకటస్వామి (1), జనార్దన రెడ్డి (2); ఆల్ స్టయిల్ రేసు - (ఎ. ఆర్.) మొదటి పటాలం (1), మూడవ పటాలం (2); డిస్కస్ త్రో-హెచ్. సి. 1202 (1), 1574 (2); హామర్ త్రో-హెచ్. సి. 1202 (1), 1336 (2); జావెలిన్ త్రో 1220 (1) 1187 (2); షాట్‌పుట్ హెచ్. సి, 1202 (1), 186 (2).

మార్కెట్‌ధరలు

హైదరాబాదు

హైదరాబాదు, నవంబరు 5: స్వర్ణ నియంత్రణ నిబంధనలవల్ల నిరవధికంగా వ్యాపారస్తులు హర్తాల్ సాగిస్తున్నందున ఇక్కడ మార్కెట్టును నేడు మూసివేశారు.

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, నవంబర్ 5:

వెండి కిలోగ్రాం	రు. 238.00
వెండి (చిల్లరధర) (10 గ్రాములకు)	2.40

వేరుశెనగ నూనె

మద్రాసు గిడ్డంగివిలువ చిల్లరగా (100 కిలోగ్రాములు) రెడి రు	171.00

వేరుశెనగ పిండి

72 కిలోగ్రాముల బస్తా) రు.	26.00

ఆముదం

(100 కిలో గ్రాం) తిరువత్తూరు: రు.	142

వేరుశనగ కాయలు

మేలురకం వంట 80 కిలోగ్రాం బోల్టు	
సుపీరియర్ శీతాకాలపు వంట	70-00

కొబ్బరినూనె

(16.5 కిలోగ్రాం)	
క్వీలన్ యం. యస్.	రు. 51-50
ఆరోవ్	రు. 50.75
రాజా	రు. 50.75

న్యూయార్క్ ప్రత్తిమార్కెట్

న్యూయార్క్, నవంబరు 4: డిశంబర్ వాయిదా ధరలు నేడు ఇలా వున్నవి:

ప్రారంభం ధర	33.33
ముగింపు ధర	33.38

తిరుపతి దేవస్థానం కార్యనిర్వాహక ఉద్యోగి

శ్రీ వి. నరసింగరావు నియామకం

హైదరాబాద్, నవంబర్ 5: కర్నూలు జిల్లాకలెక్టర్ కార్యదర్శిగా పనిచేసిన శ్రీ వి. నరసింగరావును తిరుమలతిరుపతి దేవస్థానము కార్యనిర్వాహకోద్యోగిగా ప్రభుత్వము వారు నియమించారు.

శ్రీ వెలికాని అన్నారావు జనవరి 7 వ తేదీనుండి కార్యనిర్వాహకోద్యోగి పదవినుండి విరమిస్తున్నారు. శ్రీ నరసింగరావు ఈ రెండు నెలలు శ్రీ అన్నారావుగారితో వుండి ఏ పని తెలుసుకుంటారు.

ప్రధానోపాధ్యాయునికి సత్కారం

మద్రాసు, నవంబరు 5: హిందూ ధియాలాజికల్ పాఠశాల (యోకర్‌పేట)లో వెల్లాళ్ల నుండి జరుగుతున్న శ్రీ గణపతిహోమం గత ఆదివారముతో పూర్తి అయింది. ఈ సందర్భమున హిందూ ధర్మప్రచారమునకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేస్తున్న కృషిని ప్రశంసించి పుష్పగిరి పీఠాధిపతి 'హిందూ ధర్మప్రచారక రత్న' అనే బిరుదును ఇచ్చారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1.30; సా॥ 6; రా॥ 9.]

గురువారం నవంబరు 7

హైదరాబాద్ (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-45 భక్తిరంజని (విజయవాడనుండి రిలే) 6-55 సూక్తి ముక్తావళి 7-15 రేడియోపాట 7-20 సంగీత శిక్షణ (హిందీ) 7-30 లలిత సంగీతం: 7-45 ఎస్. ఎస్. సుబ్బులక్ష్మి 8-15 విజయవాడ పాత 9-00 వాతావరణ సూచన.

మ॥ 11-40 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడనుండి రిలే) 12-10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ) 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 స్త్రీలకు ఉర్దూ 1-30 వీణాలిక: వాద్య చిత్రం 1-40 హిం. వా. 2-00 బి పాత 2-10 ఉ. వా. 2-20 బి పాత.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 వస్తుతాంశం 6-20 ఉర్దూలో కార్యక్రమము 7-15 మరాఠీ శ్రోతలకు 7-30 బి పాత 8-30 (ఢిల్లీనుంచి రిలే) 8-40 బి పాత 8-55 ఆం. ప్రసంగం 9-15 ఉ. వా. 9-30 బి పాత 10-35 బి పాత 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

హైదరాబాద్ (బి)

కడప

252.1 మీ (1190 కిలోహెర్ట్జ్)

విశాఖపట్నం

(322.6 మీటర్లు)

(హైదరాబాద్ మాత్రమే)

(89.42 మీటర్లు)

ఉ. 6-30 ఎ పాత 7-45 ప్రసార సమాప్తి.

(60.12 మీటర్లు)

8-00 ఎ పాత

(42.02 మీటర్లు)

మ. 11-40 ఎ పాత 12-10 పయోనిర్ 12-30 ఎ పాత 1-00 వీణ: 1-30 ఎ పాత 2-00 వాతావరణ సూచన.

(60.12 మీటర్లు)

సా. 6-00 ఎ పాత 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 రేడియో సంగీత సమ్మేళనం 8-55 ఎ పాత 9-15 ఆం. కార్యక్రమము 9-25 పరమ సంగీతం 9-30 రేడియో సంగీత సమ్మేళనం (మద్రాసునుండి రిలే) 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ. 6-30 శుభోదయం 6-35 ప్రసార రాశిఫలాలు 6-45 భక్తిరంజని 6-55 సూక్తి ముక్తావళి 7-15 చతురంగం 7-30 కోకిల పద్యావళి 8-15 దేశభక్తిగీతాలు 8-30 కె. కణ్ణన్: వేణువు.

మ. 11-30 రాష్ట్రగానం 11-40 మాధ్యమిక పాఠశాలలకు 12-10 ఆం. కార్యక్రమం 12-30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాద్‌నుండి రిలే) 1-00 వీణ పద్యావళి 1-30 కిమ్ సంగీతం 1-40 హిం. వా. 2-00 వాతావరణ సూచన.

సా. 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 పేటి విశేషం 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 సంగీత సమ్మేళనం (మద్రాసునుండి రిలే) 8-55 ఆం. కార్యక్రమం 9-00 ఎ. వా. 9-15 ఆం. కార్యక్రమం 9-25 లలిత సంగీతం 9-30 సంగీత సమ్మేళనం (మద్రాసునుండి రిలే) 10-35 సంగీత సమ్మేళనం (మద్రాసునుండి రిలే) 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ॥ 6-45 మంగళగానం 6-50 తుది స్పాడల్‌గోల్ 7-00 అరుల్‌వాక్కు 7-05 వాద్యగోష్ఠి 7-10 నేటి కార్యక్రమ వివరణ 7-15 త. వా. 7-30 బి. ఎ. చిదంబరనాథన్ పయోనిర్ 8-00 మధురగీతం.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలలకు 1-00 మహిళామండలి 1-30 గానమంజరి 1-40 హిం. వా. 1-50 వాతావరణసూచన 2-00 త. వా. 2-10 ఉన్నతపాఠశాలకు.

సా॥ 5-30 వి. అరుణాచలం నాదస్వరం 6-05 ప్రాంతీయ శెయిదిగల్ 6-15 శెయిది కుటిప్పగల్ 6-20 గ్రామస్థులకు (తమిళం) 7-00 శెయిది విళక్కం 7-15 త. వా. 7-30 బి పాత 8-30 ఆం. కార్యక్రమం 8-55 విరామ సంగీతం 9-00 వి. రంగనాథకి 9-30 రేడియో సంగీత సమ్మేళనం 11-00 వాతావరణసూచన ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాస్ (బి)

(211.3 మీ, 60.98 మీ.)

ఉ॥ 6-45 ఎ పాత 7-15 సంగీత మంజరి 7-30 ఎ పాత.

(211.3 మీ. 41.90 మీ)

మ. 12-00 కార్మికుల కార్యక్రమము 12-30 ఎ పాత 1-00 కదంబం 1-40 గీతమంజరి 2-00 మధురగీతం. 2-10 ఎ పాత.

(211.3 మీ, 60.98 మీ.)

సా॥ 5-30 సౌహార్ద్య సంగీతం 6-05 ఎ పాత 6-20 వాతావరణ సూచన 6-30 కార్యక్రమ వివరణ (తమిళం) 6-35 పయోనిర్ 7-15 వీణ. క్లారినెట్ 7-30 రేడియోసంగీత సమ్మేళనం 8-55 ఆం. కార్యక్రమం 9-15 ఆం. కార్యక్రమం 9-30 ఎ పాత 10-35 ఎ పాత 11-00 ప్రసార సమాప్తి, జనగణమన.

బదరీ, కేదార దేవాలయాలు

నందప్రయాగ, నవంబరు 4: మంచు విపరీతంగా కురుస్తున్నందువల్ల హిమాలయాల్లో 10,300 అడుగుల ఎత్తునవున్న బదరీనాథ్ దేవాలయం నవంబర్ 21 నుంచి మూసివేయబడుతుంది. ఈ దేవాలయాన్ని తిరిగి వచ్చే సంవత్సరం మేలో తెరుస్తారు.

11,750 అడుగుల ఎత్తునవున్న కేదారనాథ దేవాలయాన్ని నవంబర్ 18 నుంచి అరు మాసాలపాటు మూసివేస్తారు.

ముచ్చటైన 3-వ వారం - రోజూ 3 ఆటలు

* క్రౌన్, * ప్లాజా, * ఉమ - (మదరాసు)

శ్రీకృష్ణార్జున యుద్ధం (అరవం)

డైరెక్టరు: శ్రీ K. V. రెడ్డి BSC.(HONS)

నటీనటవర్గం:

* బి. సరోజాదేవి *ఎ.నాగేశ్వరరావు *ఎన్.టి. రామారావు *గుమ్మడి

మద్రాసు రిలీజు: శ్రీ లక్ష్మి ఫిలింస్, 7, ప్రెన్సిస్ జోసెఫ్ స్ట్రీట్, మద్రాసు-1

ఫోను: (P. P.) 24675.

ఇది ప్రకటన మాత్రమే, ప్రాస్‌పెక్టస్ కాదు. ఈ ప్రాస్‌పెక్టస్ నాధారము చేసికొని దరఖాస్తులు కోరబడుచున్నవి. దీని కాపీలు కంపెనీ యొక్క బ్యాంకర్ల వద్ద, బ్రోకర్ల వద్ద లభింపగలవు.

దేవీదయాల్ ట్యూబ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్

1956 కంపెనీల చట్టము క్రింద ప్రైవేట్ కంపెనీగా 1962 ఫిబ్రవరి 7 వ తేదీన స్థాపింపబడి, 1963 ఏప్రిల్ 30 వ తేదీన పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మార్చబడినది.

రిజిస్టర్డ్ ఆఫీసు: గుప్తా మిల్స్ ఎస్టేట్, రియే రోడ్, బొంబాయి - 10

వాటాల మూల ధనము:

అనుమతింపబడినది:	రు. 2,00,00,000
చందా చేసి, చెల్లింపబడినది:	
వాటా రు. 100/- గల 43,960 ఈక్విటీ వాటాలు	రు. 43,96,000
ప్రజల చందాకు విడుదలైన వాటాలు:	
వాటా రు. 100 గల 41,040 ఈక్విటీ వాటాలు -సమాన విలువకు	రు. 41,04,000
వాటా రు. 100 గల 10,000 ల 9.5% కుమ్ము లేటివ్ రిడీమబుల్ ప్రిఫరెన్స్ వాటాలు-సమాన విలువకు (వీనిపై కంపెనీ పన్నులేదు. కాని నిర్ణీత రేట్లలో ప్రథమ దశలో పన్ను మినహాయింపు వుండగల వాటాలు)	రు. 10,00,000

బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు

శ్రీ హెచ్. ఎం. పటేల్ (చేర్మెన్) వారుతల్ విద్యా మండల్, నల్లభాయ్ విద్యానగర్, ఆనంద్:	వర్తకులు
శ్రీ అమీర్‌చంద్ టి. గుప్తా, 74, మెరైన్ డ్రైవ్, బొంబాయి.	పారిశ్రామికులు
శ్రీ సురేష్ టి. కిలాచంద్, 45-47, అపోలో వీధి, బొంబాయి-1,	
శ్రీ జే. ఎం. మెహతా, 14-ఎ, మేఫేర్ గార్డన్స్, లిటిల్ గిబ్స్ రోడ్, మలబార్ హిల్, బొంబాయి-6.	పారిశ్రామికులు కోలాబరేటర్లయిన డెల్టా మెటల్ కంపెనీ లిమిటెడ్, లండన్ యొక్క ప్రతినిధి.
శ్రీ ఓంప్రకాశ్ టి. అగర్వాల్, 177, మెరైన్ డ్రైవ్, బొంబాయి-1.	పారిశ్రామికులు
శ్రీ ఎస్. ఎ. కరీమ్, పామర్‌సెట్ ప్లేస్, సోఫియా కాలేజి ప్రక్కన, బూలాబాయి దేశాయ్ రోడ్‌కు పైగా, బొంబాయి-26.	పారిశ్రామికులు కోలాబరేటర్లయిన డెల్టా మెటల్ కంపెనీ లిమిటెడ్, లండన్ యొక్క ప్రతినిధి.
డాక్టర్ కాంతినారాయన్ మిస్త్రీ, "యుసీక", ప్లాట్ నెం. 440, 10 వ రోడ్, చెంబూరు, బొంబాయి-71.	బిజినెస్ ఎగ్జిక్యూటివ్

మేనేజింగ్ డైరెక్టర్:

శ్రీ అమీర్‌చంద్ టి. గుప్తా, 74, మెరైన్‌డ్రైవ్, బాంబే-1.

బ్యాంకర్లు:

1. ది బ్యాంక్ ఆఫ్ బరోడా లిమిటెడ్, అపోలో వీధి, బొంబాయి-1.
2. ది పంజాబ్ నేషనల్ బ్యాంక్ లిమిటెడ్, సర్ ఫిరోజిషా మెహతా రోడ్, బాంబే-1.
3. ది కెనరా బ్యాంక్ లిమిటెడ్, సర్ ఫిరోజిషా మెహతా రోడ్, బాంబే-1.
4. ది ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్, సర్ ఫిరోజిషా మెహతా రోడ్, బాంబే-1.

అండర్ రైటర్లు

పేరు	అడ్రసు
1. లైఫ్ ఇన్సురెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా,	జీవన్‌కేంద్ర, జనపథ్‌జి తాతారోడ్ బాంబే-1,
2. ది బ్యాంక్ ఆఫ్ బరోడా లిమిటెడ్,	అపోలో వీధి. బాంబే.
3. ది కెనరా బ్యాంక్ లిమిటెడ్,	సర్ ఫిరోజ్ షా మెహతా రోడ్, ఫోర్ట్, బాంబే-1.
4. ది న్యూ ఇండియా అస్యురెన్సు కంపెనీ లిమిటెడ్,	ది న్యూ ఇండియా అస్యురెన్సు బిల్డింగు, మహాత్మా గాంధి రోడ్, ఫోర్ట్, బాంబే-1.
5. మెసర్స్ ఫి. ఆర్. సుబ్రహ్మణ్యం,	70 ఎ, స్టాక్ ఎక్స్‌ఛేంజి బిల్డింగ్, అపోలో వీధి, ఫోర్ట్, బాంబే-1.
6. మెసర్స్ రమణ్‌లాల్ ఎన్. షేత్,	స్టాక్ ఎక్స్‌ఛేంజి న్యూ బిల్డింగ్, అపోలో వీధి, ఫోర్ట్, బాంబే-1.
7. మెసర్స్ రజనికాంత్ పి. షేత్,	స్టాక్ ఎక్స్‌ఛేంజి న్యూ బిల్డింగ్, అపోలోవీధి, ఫోర్ట్, బాంబే-1.
8. మెసర్స్ లూయి & జోన్స్,	బ్యాంక్ ఆఫ్ బరోడా బిల్డింగ్, అపోలో వీధి, ఫోర్ట్, బాంబే-1.
9. మెసర్స్ దేవ్‌కరన్ నాన్‌జీ & కంపెనీ,	స్టాక్ ఎక్స్‌ఛేంజి న్యూబిల్డింగ్, అపోలో వీధి, ఫోర్ట్, బాంబే-1.
10. మెసర్స్ ఆర్. ఆర్. నబార్ & కంపెనీ	31, దలాల్ వీధి, ఫోర్ట్, బాంబే-1.
11. మెసర్స్ హెచ్.సి. మెహతా & కంపెనీ,	కానాట్ హౌస్, కానాట్ ప్లేస్, న్యూఢిల్లీ.
12. మెసర్స్ రాజారామ్ భసిన్ & కంపెనీ,	ఎ-320, డిఫెన్స్ కాలనీ, న్యూఢిల్లీ-1
13. మెసర్స్ ఎం. ఎం. సైగల్,	33, స్టాక్ ఎక్స్‌ఛేంజి బిల్డింగ్, అసఫీ రోడ్, న్యూఢిల్లీ.
14. మెసర్స్ నంజప్పయ్య జాగీర్దార్.	181, కావేరీ రోడ్, బెంగుళూరు.
15. మెసర్స్ సుశీల్ బ్రదర్స్,	7/166-ఎ, స్వరూప్‌నగర్, కాన్పూరు

బ్రోకర్లు

1. మెసర్స్ పి. ఆర్. సుబ్రహ్మణ్యం,	70 ఎ, స్టాక్ ఎక్స్‌ఛేంజి బిల్డింగ్, అపోలో వీధి, బాంబే-1.
2. మెసర్స్ రమన్‌లాల్ లాల్‌భాయ్ షేత్,	స్టాక్ ఎక్స్‌ఛేంజి. న్యూ బిల్డింగ్, అపోలో వీధి, బాంబే-1.
3. మెసర్స్ రజనికాంత్ పి. షేత్	స్టాక్ ఎక్స్‌ఛేంజి, న్యూ బిల్డింగ్, అపోలో వీధి, బాంబే-1.
4. మెసర్స్ లూయీ & జోన్స్,	బ్యాంక్ ఆఫ్ బరోడా బిల్డింగ్, అపోలో వీధి, ఫోర్ట్, బాంబే-1.
5. మెసర్స్ దేవ్‌కరన్ నాన్జీ & కంపెనీ,	స్టాక్ ఎక్స్‌ఛేంజి, న్యూ బిల్డింగ్, అపోలో వీధి, ఫోర్ట్, బాంబే-1.
6. మెసర్స్ ఆర్. ఆర్. నబార్ & కంపెనీ,	31, దలాల్ వీధి, ఫోర్ట్, బాంబే-1.
కలకత్తా:	
1. మెసర్స్ స్పెన్స్, సిడన్సీ & గఫ్ ప్రైవేట్ లిమిటెడ్,	6, లయన్స్‌రేంజి, కలకత్తా-1.
2. మెసర్స్ జి. ఎం. సైని,	అలహాబాద్ బ్యాంక్ బిల్డింగ్, 14, ఇండియా ఎక్స్‌ఛేంజ్‌ప్లేస్, కలకత్తా.
న్యూఢిల్లీ:	
1. మెసర్స్ హెచ్. పి. మెహతా & కంపెనీ,	కానాట్ హౌస్, కానాట్ ప్లేస్, న్యూఢిల్లీ.
2. మెసర్స్ రాజారామ్ భసిన్ & కంపెనీ	ఎ. 320, డిఫెన్స్ కాలనీ, న్యూఢిల్లీ-1.
3. మెసర్స్ ఎం. ఎం. సైగల్,	33, స్టాక్ ఎక్స్‌

దక్షిణ వియత్నాంలో సైనిక శాసనం

పరిస్థితి అనుకూలించినప్పుడే ప్రజాప్రతినిధులకు అధికారం

సైగాన్: నవంబర్ 4: దక్షిణవియత్నామ్ అంతటా సైనికశాసనం అమలు జరిపి విప్లవసైన్యాధికారవర్గం నేడు ప్రకటించింది.

దేశంలో నియంతృత్వాన్ని గానీ, అస్తవ్యస్తపు ప్రజాస్వామ్యాన్ని గానీ నెలకొల్పటం తమ లక్ష్యం కాదని కూడా స్పష్టం చేసింది.

అయితే పరిస్థితులు అనుకూలించినప్పుడు ప్రజలు ఎన్నుకొన్న ప్రభుత్వానికి రాజకీయాధికారాన్ని అప్పగించటం సాయుధబలగాలు లక్ష్యంగా పెట్టుకొన్నవనికూడా సైన్యాధికారవర్గం వెల్లడించింది.

జెం ప్రభుత్వానికి ఉద్వాసన చెప్పిన పోరాటంలో సైన్యానికి కలిగినష్టం 5 గురు మృతి, 20 మందికి గాయాలు తగలటం మాత్రమేనని సమాచారశాఖ డైరెక్టరు బ్రిగేడియర్ జనరల్ త్రాన్ తుఓయ్మో అన్నారు.

విప్లవమండలిలో సుమారు 40 మంది సేనాపతులుంటారనీ; వారు ఆపతికాలంలోనే ప్రజలకు పరిచితులవుతారనీ కూడా ఆయన అన్నారు.

ఇళ్ళు తగులపెట్టేవారనీ, దోపిడీలు చేసేవారనీ, కమ్యూనిస్టు ప్రచార సాహిత్యాన్ని కంచిపెట్టేవారనీ అక్కడికక్కడకూడా కాల్చివేయటం అవుతుందని కొత్త ప్రభుత్వం వేరొక ప్రకటనచేసింది. 6 గురికంటే ఎక్కువమంది ఎక్కడా సమావేశం కారాదనీ, ప్రచారకులు జవసరాలనీ, ఏ విధమైన ప్రతీకార చర్యలూ జరపరాదనీకూడా ఉత్తరువుచేసింది.

ప్రస్తుతం నిర్బంధంలోవున్న కమ్యూనిస్టేతరులందరి విషయం విడివిడిగా పరిశీలించి, విడిచిపెట్టి, నూతన సమాజ నిర్మాణంలో పాల్గొనే అవకాశాన్ని వారికి కలిగించటం అవుతుందనికూడా ప్రభుత్వం ప్రకటించింది.

జెం సోదరుల కళేబరాలు మాయం

ఇదిట్లావుండగా, పదభ్రష్టులై ఆత్మహత్య చేసుకొన్నారన్న జెం సోదరుల కళేబరాలు రాత్రి ఆస్పత్రి నుంచి మాయం అయాయని నేటి ఉదయం ప్రకటించారు. ఇది చాలామందికి విస్మయం కలిగించింది.

అసలు వారి అంతం ఎట్లా సంభవించిందన్నదే అనుమానాస్పదం అయింది. ఆత్మహత్య చేసుకొన్నారని ప్రభుత్వం ప్రకటించింది. ఒక సైనిక శకటంలో సైగాన్‌కు తీసుకువస్తూ వారిని కాల్చి చంపివేశారని విన్పించడమైనవారు అంటున్నారు. వారి తలమీద, మెడలమీదా గాయాలు కనిపించినవని కళేబరాలను చూసినవారు చెప్పారు.

ఆటుతర్వాత కళేబరాలు భస్మంచేయబడిన వని ఒకవార్త ప్రచారం అయింది. కాని తర్వాత పెంటాగన్ అస్పత్రిలో వున్నట్లూ, తరోజు మధ్యాహ్నం భస్మం జరుగుతుందనీ తరువాత తెలిసింది.

ఈస్థితిలో నేటి ఉదయం ఆ కళేబరాలు మాయమయాయని అస్పత్రి ఉద్యోగులు అనటంమళ్ళీ అనుమానమే కలిగించింది. బహుశా అధికారులు అట్లా చెప్పమని ఉద్యోగులకు ఉత్తరువుచేసి వుండవచ్చునని భావించబడుతున్నది. పత్రికా విలేకరులను అస్పత్రిలోకి రానివ్వలేదు.

గతరాత్రి 7 గంటలకు కర్ఫ్యూ అమలులోకి వచ్చినతర్వాత కళేబరాలను బంధువులకు అప్పగించవచ్చునని సైనికవర్గాలనుంచి తెలిసిందిగాని, రాత్రి 12 గంటలు దాటేవరకూ అస్పత్రి వెలుపల కాచుకొనివున్న పత్రికలవారికి అటువంటి సూచన ఏమీ కనిపించలేదు. నేటి ఉదయంకూడా అస్పత్రి చుట్టూ సైనికకాపలా దిట్టంగా వుంది.

విప్లవ మండలి నాయకుడు నోక్‌లోను ప్రధానిగా నియమించింది. ఆయన శౌర్యుడు. పదుమ్ బిరిన్ ఏండ్ల. బెంహియాంలో విదేశాంగ మంత్రిగా వుండి గత ఆగస్టులో శౌద్ధ వ్యతిరేక ప్రధానాలకు నిరసనగా రాజీనామా ఇచ్చిన డువాన్ మాన్ తిరిగి విదేశాంగమంత్రిగా నియమింపబడ్డారు.

ఇదివరకు సాయుధ బలగాల సేనాపతి వర్గ ప్రధానాధికార పదవిని తాత్కాలికంగా నిర్వహిస్తూ వుండిన మేజర్ జనరల్ త్రాన్‌వాన్ దాన్ రక్షణ మంత్రిగా, విప్లవ మండలి ఉపాధ్యక్షుడుగానూ నియుక్తులైనారు.

మేజర్ జనరల్ దువాంగ్‌వాన్‌మిన్ మండలి అధ్యక్షుడుగా వుంటారు.

తిరుగుబాటు తేదీటంలో కీలకంగా ఎంచబడుతున్న బ్రిగేడియర్ జనరల్ తోన్ థాట్ దిన్ ఆంతరంగిక వ్యవహారాల మంత్రిగా, విప్లవ మండలి ఉపాధ్యక్షుడుగా, సైనికాధికారిగా వుంటారని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది.

బౌద్ధులపై అకాండ తాండవం రోజులలో అమెరికాలో రాయబారిగా వుండి నిరసనగా ఆ పదవికి రాజీనామా ఇచ్చిన త్రాన్‌వాన్ చాంగ్ తిరిగి అక్కడే ఆ పదవికే నియమింపబడతారని తెలిసింది. ఆయన మదాం నూ తండ్రి.

జెం అంగరక్షకవలయంగా ఎంచబడిన నియత్నామ్ ప్రత్యేక బలగాల అధిపతి కర్నల్ లీ క్వాంగ్ తుంగ్‌ని నిన్న కాల్చివేశారని అనుకొంటున్నారు.

కొత్త ప్రధాని ప్రభృతులు అమెరికా ప్రభుత్వానికి అమోదయోగ్యులే కాగలరని తలచబడుతున్నది. అమెరికా ప్రభుత్వం నేడో రేపో కొత్త ప్రభుత్వాన్ని పరిగణించగలదని అనుకొంటున్నారు.

సూ ల సంతానం క్షేమం

నో దిన్ నూ, మదాం నూ ల బిడ్డలు ముగ్గురూ సైగాన్‌లో క్షేమంగా వున్నారని అమెరికాలో వున్న మదాముకు తెలియజేయబడింది. మదాం నూ కోరేటట్లయితే వారిని రోమ్‌కు చేర్చటమవుతుందనీ ఆమెకు తెలియజేయబడింది.



కాంగ్రెసు సభలలో పాల్గొనడానికిగాను ప్రధాని శ్రీ నెహ్రూ విమానంమీద జయపూర్‌రాగానే రాజస్థాన్ గవర్నర్ డాక్టర్ సంపూర్ణానంద్, ముఖ్యమంత్రి శ్రీ సుఖాడియా ఆయనకు స్వాగతమిచ్చారు.

కాశ్మీర్ విషయంలో పాకిస్తాన్ కొత్తవాదం

ఢిల్లీలో విమర్శ: పాక్ వైఖరికి చైనా వైఖరికి పోలికలు

న్యూఢిల్లీ, నవంబరు 4: పాకిస్తాన్‌లో ప్రవహిస్తున్న మూడు నదులకు కాశ్మీర్ నుంచే నీరు వస్తున్నదికాబట్టి, కాశ్మీర్ తమకే చెందాలని పాకిస్తాన్ చేస్తున్న వాదం, చట్టసమ్మతము, రాజ్యాంగ విహితము అయిన సార్వభౌమాధికారము ఆధారం గాక, "యథార్థ అధీనరేఖ" అన్న పేరుతో భారత భూభాగాన్ని కబళించడానికి సైన్యములు చేస్తున్న వాదానికి దీటుగా ఉన్నదని నేడు ఇక్కడ అభిజ్ఞవర్గాలవారు పేర్కొన్నారు.

కాశ్మీరునుగూర్చి, తత్సంబంధమైన ఇతర విషయాలనుగూర్చి అమధ్య విభలమైన భారత–పాకిస్తాన్ చర్చల సందర్భంలో పాకిస్తానీ ప్రతినిధివర్గం ప్రప్రథమంగా ఈ వాదాన్ని ప్రతిపాదించింది.

ఇటీవల పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ అయూబ్‌ఖాన్ ఒక అమెరికన్ టెలివిజన్ షోలో దీనిని పునశ్చరణ చేశారు. చైనా–అమెరికాలను సన్నిహిత పరచడానికి "అతిబలాయతికల మధ్యవర్తిగా" వ్యవహరించడానికి తాను సంసిద్ధంగా ఉన్నామనీ, చైనా–అమెరికా – పాకిస్తాన్‌లు సన్నిహితంకావటం "అందరికీ శ్రేయోదాయకమ"నీ కూడా ఈ షోలో ఆయన చెప్పారు.

కాశ్మీర్ పాకిస్తాన్‌లోనే ఉండాలనీ, లేకపోతే వ్యవసాయ అవసరాలకుగాని, విద్యుదుత్పత్తికి గాని తమదేశం నీరు నిల్వచేసుకునే వీలుండదనీ పాకిస్తాన్ ప్రతినిధివర్గం భారత–పాక్ చర్చలలో వాదించింది.

భారత ప్రతినిధివర్గం ఇందుకు సమాధానం చెబుతూ, ఈ వాదాన్నే కనుక ఆమోదించినట్లయితే సమస్త నదులకు దిగువున ఉన్న ప్రతిదేశం వాటికి ఎగువన ఉన్నదేశంలోని భూభాగం తమకు చెందాలని వాదించే అవకాశం ఏర్పడుతుందనీ, దీనిఅర్థం నదికి చిట్టచివర ఉన్న దేశానికి ఎగువన అన్ని ప్రాంతాలపైన అధిపత్యం ఉండాలని సూచించటమేనని స్పష్టం చేసింది.

విస్తరణకాంక్షతో కూడిన ఈ సిద్ధాంతాన్ని ఆమోదించటమే జరిగితే, ఆసియా, ఆఫ్రికా, ఐరోపా, లేదా అమెరికాలలోని పెక్కు రాజ్యాలు సరిహద్దులు సురక్షితంగా ఉండవని అభిజ్ఞవర్గాలవారు అంటున్నారు. దీనివి ఆచరణలోపెడితే ప్రపంచంలోని పలుప్రాంతాలలో అంతర్జాతీయ సంబంధాలు అవ్యవస్థపాలవుతాయనికూడా వీరు తెల్పుతున్నారు.

పాకిస్తాన్ నిరసన

వాక్యరాజ్యసమితి, నవంబరు 4: జమ్ము–కాశ్మీర్ రాష్ట్రంలో యుద్ధవిరమణరేఖకు ఈవల భారత భూభాగంలో ఉన్న చాకాటాట్ గ్రామం సమీపాన ఇటీవల తటస్థించిన సంఘటనపై పాకిస్తాన్, భద్రతామండలికి ఒక నిరసనపత్రం అందజేసింది. "యుద్ధవిరమణ రేఖకు రాజకీయమైనా లేదా, సరిహద్దునా విషయకమైన ప్రాముఖ్యం ఆపాదించడానికి" భారతదేశం ప్రయత్నిస్తోందనీ, "దానికి అలాంటి ప్రాముఖ్యం అసలు లేనేలేద"నీ ఆరోపించింది.

పాకిస్తాన్ తన ఈ నిరసనను ఒకలేఖ రూపంలో భద్రతామండలి అధ్యక్షునకు నవంబరు 1 వ తేదీన అందజేసింది. ఆ లేఖను ఈనాడే ప్రకటించింది.

పొరపరిపాటా వ్యవస్థలు యుద్ధవిరమణ రేఖవరకే పనిచెయ్యాలని సూచిస్తూ భారత–పాకిస్తాన్ దేశాలకు వచ్చిన సమితిసంఘం తీర్మానించింది. పాకిస్తాన్ జాగ్రత్తపడితే ఈలేఖలో అతిశయోక్తులు ప్రవేశపెట్టేవారు

భద్రతామండలి తలపెట్టినట్లుగా కాశ్మీర్ సమస్యను పరిష్కరించడానికి భారతదేశం అరోధాలు కల్పించడానికి ప్రయత్నిస్తోందంటూ పాకిస్తాన్ తన మామూలువాదాన్నే ఇందులో పునశ్చరణ చేసింది.

పూంచ్ విద్యుత్ కేంద్రం

శ్రీనగర్, నవంబర్ 4: 800 మంది సైనిక సిబ్బంది, 300 మంది పౌరులతో కలసి పనిచేసే, జీలర్ నదినుంచి కాలువద్వారా పూంచ్ జలవిద్యుత్కేంద్రానికి నీటి సరఫరాను పునరుద్ధరించారు.

ఇదివరలో విద్యుత్ కేంద్రానికి నీరు సరఫరా చేస్తున్న కాలువను అక్టోబర్ 22 వ తేదీన పాకిస్తానీయ ధ్వంసం చెయ్యటంతో పూంచ్ పట్టణానికి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. విద్యుత్ కేంద్రం తిరిగి నవంబర్ 2 వ తేదీ సాయంత్రం 6 గంటలనుంచి పని ప్రారంభించింది.

పాకిస్తానీలు మళ్ళీ విధ్వంసకాండ సాగిస్తే కలిగే పరిస్థితిని ఎదుర్కొనేందుకు విద్యుత్ కేంద్రంలో రెండు డీసెల్ ఇంజన్లను సంసిద్ధంగా ఉంచటం జరిగిందని అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

సైనికాధికారుల సమావేశం

న్యూఢిల్లీ, నవంబర్ 4: పూంచ్ ప్రాంతంలో భారత, పాకిస్తాన్ దేశాల సైనికాధికారులు నిన్న సమావేశమై జరిపినచర్చలు ఫలప్రదంకాలేదని విదేశీ వ్యవహారాలశాఖ ప్రతినిధి ఒకరు నేడు ఇక్కడ చెప్పారు.

పూంచ్ కిలవిద్యుత్ కేంద్రానికి నీరు సరఫరాచేసే కాలువకు పాకిస్తానీలు పెట్టిన గండ్లనుగూర్చి దర్యాప్తు జరిపించాలని భారత దేశం విజ్ఞప్తిచేసిన దరిమిలా సమితి సైనిక పరిశీలకుల అధ్యక్షతన ఈ సమావేశం ఏర్పాటైంది. ఈసమావేశం అక్టోబర్ 31వ తేదీనే జరగవలసిందికాని, పాకిస్తాన్ కోరికపై నవంబరు 3 వ తేదీకి వాయిదాపడింది. ఇంతకు మునుపు పాకిస్తానీ సైనికాధికారి, తమ దేశస్థులే ఆ కాలువకు గండ్లు పెట్టారని సమితి పరిశీలకుల సమక్షంలో అంగీకరించి, రావల్పిండి నుంచి కొత్తగా ఆదేశాలు పొందడానికి గడువు కావాలని కోరారు.

తంతితపాలా సిబ్బందికి "ఓవర్‌టైమ్" భత్యం

త్వరలో ఏర్పాటు: కేంద్రమంత్రి శ్రీ సేన్

వెల్లడి: సమస్యలపై భగవత్ ప్రకటన

లూధియానా, నవంబరు 4: పోస్టల్ ఉద్యోగులకు "ఓవర్ టైమ్" భత్యాన్ని ముట్టజెప్పే ఏర్పాట్లు త్వరలోనే జరగగలదని కేంద్ర తంతి తపాలామంత్రి శ్రీ ఎ. కె. సేన్ నేడు ఇచ్చట అఖిల భారత పోస్టల్ ఉద్యోగుల (శివ తరగతి) సప్తమ వార్షిక మహాసభను ప్రారంభిస్తూ వెల్లడిచేశారు.

రెండవ వేతనసంఘం ఇట్టి సిఫార్సును చేయకపోయిన కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఈ భత్యాన్ని ఏర్పాటు చేయదలచింది" అని ఆయన ఈ సందర్భంలో తెలియచేశారు.

గృహవసతులనుగూర్చి తంతి తపాలా ఉద్యోగులు వెల్వరిస్తున్న కోర్కెలను గురించి మాట్లాడుతూ, ఈ విషయంలో గూడా ప్రభుత్వం కొంత సముఖంగా వ్యవహరించ గలదని, ఈ ఉద్యోగులకు సంబంధించిన గృహవసతివధకానికి ఒకదానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇచ్చి ఆలోచిస్తున్నదని శ్రీ సేన్ చెప్పారు.

ఇన్‌స్పెక్టర్ల జీతాలను పంచడాన్నిగూర్చి వస్తున్న సూచనలను పరిశీలించవలసిందిగా తంతి తపాలాలోర్డువారిని కోరామనిగూడా సేన్ చెప్పారు.

ఇది ఇట్లా వుండగా రవాణాశాఖ ఉపమంత్రి శ్రీ బి. భాగవతి నేడు ఇచ్చట పత్రికా విలేకరులతో మాట్లాడుతూ మూడవ ప్రణాళిక కాలంలో వెలకొల్పాలనుకున్న 20 వేల పోస్టాఫీసులను ప్రణాళిక వ్యవధిలోగ వెలకొల్పడం సాధ్యం అవుతుందనే అనిపిస్తున్నదని, ఇంతవరకు 10 వేల పోస్టాఫీసులను వెలకొల్పడం జరిగిందని, ఇక మిగిలిన ప్రణాళికా కాలంలో తక్కిన 10 వేల పోస్టాఫీసులను వెలకొల్పడం జరుగుతుందని చెప్పారు.

నాల్గవ ప్రణాళికా కాలంలో గ్రామాలలోను, వెనుకబడి వున్న ప్రాంతాలలోను, అదివాసీ ప్రాంతాలలోను అధికం తంతి తపాలా కార్యాలయాలను ప్రారంభించాలని ఆలోచనలు జరుగుతున్నాయని శ్రీ భాగవతి తెలియజేశారు.

తంతి తపాలా శాఖలో ఉద్యోగులతోను అధికారులతోను సమష్టి సంఘాలను ఏర్పాటు చెయ్యాలన్న ప్రతిపాదనను రవాణాశాఖ సూత్రప్రాయంగా ఆమోదించిందని, త్వరలోనే ఈ విషయాన్ని గూర్చి కార్మిక సంఘాలతో త్వరలో ఆలోచించగలమని గూడా శ్రీ భాగవత్ తెలియజేశారు.

"ఈ సంఘాలు పట్టి సలహా సంఘాలు కావు. ఉద్యోగుల కష్ట సుఖాలను గురించి, సమస్యలను గురించి ముఖ్యమైన నిర్ణయాలు చేయగల అధికారం ఈ సంఘాలకు వుంటుంది. ఈ సంఘాలలో తేలని విషయాలు అంటూ వుంటే, వాటిని పరిష్కర్తృత్వానికి పంపడం జరుగుతుంది" అన్నారు.

నిర్బంధితుల విడుదల

చండీఘర్, నవంబరు 4: పంజాబ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ జస్టిస్ గురుదేవ్‌సింగ్ నేడు 6 గురు కమ్యూనిస్టు నిర్బంధితులుపెట్టుకున్న 'హెబియస్ కార్పస్' దరఖాస్తులను ఆమోదించి, వారి విడుదలకు ఉత్తరువు చేశారు.

హెడన్‌సా



మూలవ్యాధుల నుండి త్వరితగతిని నిరపాయముగ నివారణ కలిగిస్తుంది

హెడన్‌సా లో స్పర్శజ్ఞానము పోగొట్టు మందులేవీ లేవు—బద్దలకు మరకకాదు.

DZ-1285 TG

అవినీతి అపవాదునుంచి కేరళ మంత్రులకు విముక్తి

ఆరోపణల్లో 'సారం' లేదని నెహ్రూ 'తీర్పు'

జైపూర్, నవం 3 కేరళ ముఖ్యమంత్రి ఆర్. శంకర్, పరిశ్రమల మంత్రి దామోదరమీనన్‌లపై వచ్చిన అవినీతి ఆరోపణలలో 'సారం' ఏమీ లేదని ప్రధాన మంత్రి నెహ్రూ తేల్చారు.

ఈ ఆరోపణలకు సంబంధించి మనకు సంపబడిన కాగితాల నన్నిటినీ చూసి, ఇందులో సంబంధం కల వివిధ వ్యక్తులతో మాట్లాడిన మీదటనే తామీ నిర్ణయానికి వచ్చినట్లు శ్రీ నెహ్రూ పెల్లడించారు.

ఆరుపుటలు వున్న శ్రీ నెహ్రూ 'తీర్పు' అఖిలభారత కాంగ్రెస్ సంఘం సభ్యులకు నేడు పంచిపెట్టబడింది.

ఈ ఆరోపణలు మొదట 1962 జనవరిలో కేరళలోని కొన్ని మళయాళం పత్రికలలో ప్రచురించబడినాయి. వాటిపై మంత్రులు పరువునష్టం దావాలు వేయగా ఇరు కోర్టు కెక్కాయి. దరిమిలా చైనా దండయాత్ర ఆపాంతర పరిస్థితి రావటంతో మళయాళ పత్రికా సంపాదకులు కోరికపై ఆపరువునష్టం దావాలు ఉపసంహరించుకోబడినాయి. కాని ఆరోపణలను ప్రచురించిన పత్రికలు ఆ ఆరోపణలను ఉపసంహరించుకోలేదు.

'ఆరోపణలు ఉపసంహరించుకోబడితే పరువునష్టం దావాలను ఉపసంహరించుకోవటం సూటిగా వాస్తవమేయం కాకపోయినా, అప్పటి పరిస్థితులలో ప్రభుత్వం సత్వరంగానే ప్రవర్తించినట్లు కనపడుతుంది' అని శ్రీ నెహ్రూ అభిప్రాయపడ్డారు. ఈ ఉపసంహారంవల్ల ప్రతికూలమైన అభిప్రాయానికి రావటానికి అవకాశం వుంటుందని తమకు తలచటం లేదని కూడా ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి శంకర్‌పై వచ్చినఆరోపణలు (1) టాటా ఇంజనీరింగు, ఆటో మొబైలు కంపెనీనుంచి 100 ట్రక్కు ఛాసిస్సులను కొనటానికి ప్రభుత్వం తరపున ఆర్డర్లు ఇచ్చి అందుకు 'పతిఫలంగా' రెండు ఛాసిస్సులను పూరికి పుచ్చుకొన్నారు. (2) మే 1960 మోడల్ అంబాసడర్ కారు కొనడంలో దొంగతనం, బాగుచేతకు అయిన ఖర్చు చాలా తక్కువ అయినా, ఇన్సూరెన్సు మొత్తం అంతటికీ (రూ. 12,150 లు) పుచ్చుకొన్నారు.

(3) శ్రీ శంకర్ భార్య నెయ్యివిరాల పైచిలుకు లడవిభూమిని కౌలుకు తీసుకొన్నది. దాని నానుకొని వున్న పదిగుంటల్లో కొంత మేరను ఆక్రమించి పొగులోకి తెచ్చింది.

పరిశ్రమల మంత్రి దామోదర మీనన్‌పై చేయబడిన ఆరోపణ: అదిళవాడులోని ఒక వ్యాపారస్థునికి కమ్యూనికేషన్సు శిక్షణకు సంబంధించి కొన్ని దరఖాస్తులు చూసేటప్పుడు 'ప్రతిఫలంగా' ఆయన సహధర్మచారిణి ఖరీదైన చీరలు పుచ్చుకొన్నారు.

వీటిపై శ్రీ నెహ్రూ వెల్లడించిన అభిప్రాయాలు: ట్రక్కుల కొనుగోలు సందర్భంలోగానీ, కాకు ఇన్సూరెన్సు మొత్తాన్ని తీసుకోవటంలో గానీ శ్రీ శంకర్ అనుచితంగా వ్యవహరించినట్లు నాకు తోచలేదు. ట్రక్కుల వ్యాపారంలో అవినీతికి పాల్పడినా దనిగాని. పలుకుబడిని అక్రమంగా వినియోగించాడని కానీ ఆయనపై ఆరోపించకున్నవని నేను అనుకొను.

ఇక ఆయన భార్య అడవిభూమిని కౌలుకు తీసుకొని, పదిగుంటలో కొంతమేరను ఆక్రమించిందనే ఆరోపణలో కూడా 'సారం' వున్నట్టు నాకు కనిపించలేదు.

పోతే శ్రీ దామోదర మీనన్‌పై ఆరోపణకు ఎటువంటి నిదర్శనమూలేదు. కదుళ్ళకు లైసెన్సులను మంజూరుచేసింది మంత్రివర్గ ఉపసంఘం, అది కూడా కేంద్రప్రభుత్వానికి సిఫార్సుమాత్రమే, తుదినిర్ణయం కేంద్రాలదే, ఈ ఆరోపణలో అణు మాత్రమైనా సారంలేదని నా అభిప్రాయం.

Subscribe Now!

సోవియట్ భూమి

భారత–సోవియట్ స్నేహ చిహ్నమైన సచిత్ర పక్షపత్రిక

ఇంగ్లీషు, 12 భారతీయ భాషలు మరియు నేపాలీలో ప్రచురింపబడుచున్నది

1963 నవంబరు 1 వ తేదీనుండి ప్రత్యేక తగ్గింపు చందాలు



	భారతీయభాషలు	ఇంగ్లీషు, నేపాలీలో ముద్రణ ముద్రణ
ఒక యేడాదికి	రు. 4-00	రు. 5-00
రెండు యేండ్లకు	రు. 6-00	రు. 7-50
మూడు యేండ్లకు	రు. 8-00	రు. 10-00
ఒక కాపీ	నప్రా. 0-25	నప్రా. 0-40

ఉచితముగా, అందమైన పలు రంగుల క్యాలెండరు మరియు ఆకర్షణీయమైన బహుమతులు పొందండి

వందా మీ ఏజెంటువద్ద కట్టండి లేక యీ క్రింది వారికి పంపండి:
ఇన్‌ఫర్మేషన్ బ్రాంచి ఆఫ్ ది యు.ఎస్.ఎస్.ఆర్ కాన్సులేట్ జనరల్ ఇన్ మద్రాస్, 22, విజయరాఘవాచారి రోడ్, టి–నగర్, మద్రాస్.

దీన్‌జం కనిష్ట సోదరుని అరెస్టు

మాజీ ఉపాధ్యక్షుడు ప్రధానిగా మంత్రివర్గం: విప్లవం సమాప్తి

సైగాన్, నవంబరు 4: దక్షిణ వియత్నాం సైనిక ప్రభుత్వం దీన్‌జం తిమ్మడైన శ్రీ నగోదీన్ కాన్‌ను అరెస్టు చేసినట్లు నేడు విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది. వివరాలుమాత్రం లభ్యం కాలేదు. శ్రీ కాన్ పతనమైన ప్రభుత్వంలో ఎటువంటి పదవీ నిర్వహించలేదుగాని దక్షిణవియత్నాం ఉత్తరప్రాంతంలో వారు అధ్యక్షుని అనధికార ప్రతినిధిగా వ్యవహరించారు.

దీన్‌జం మరోసోదరుడు దీన్‌థక్ ఇప్పుడు రోమ్‌లో ఉన్నారు. వారు కాథలిక్ అర్చిబిషప్‌గా ఉన్న హ్యూ పట్టణంలోనే మొట్టమొదట కాథలిక్కులు, బౌద్ధులమధ్య సంఘర్షణలు జరిగాయి.

దీన్‌జం, వారిసోదరుడు న్హూల దేహాలను యిటీవల ప్రభుత్వస్మశాన వాటికలో సమాధి చేసినట్లు నేటిరాత్రి వార్త వచ్చింది. కాని ఈ వార్త ధృవపడలేదు.

శ్రీ కాన్ నివాసగృహాన్ని సైనికులు కావలి కాస్తున్నారు.

కొత్త మంత్రివర్గం

మాజీ ఉపాధ్యక్షుడు నగూయెన్ నగోక్‌తో (55) ప్రధానిగా నియమింపబడ్డారని, విప్లవ సేనామండలి అనుమతితో వారు మంత్రివర్గాన్ని ఎన్నుకున్నారని సైగాన్ రేడియో ప్రకటించింది. వారుకూడా కర్తవ్యవహారాలమంత్రిగా కూడా పనిచేస్తారు. వారు బౌద్ధులు. విదేశాంగమంత్రిగా శ్రీ ఫాంఢాంగ్‌లాం నియమింపబడ్డారు.

ప్రభుత్వం విప్లవం పూర్తి అయిందని ప్రకటించింది, పరిస్థితి వీరిచిత్రమైనదే అయినప్పటికీ ప్రభుత్వానికి రాజకీయ అధికారాలను బదిలీ చేస్తుందని నియత్నం వార్తా సంస్థ తెల్పింది.

బౌద్ధగురువు థిచ్ త్రి క్వాంగ్, మరో యిద్దరు బౌద్ధ సన్యాసులు ఇంతవరకు రక్షణ తీసుకుంటున్న అమెరికా దౌత్య కార్యాలయాన్ని విడిచిపెట్టి క్యాలాప్ వగోడకు వెళ్లిపోయారు.

సైగాన్‌లో నేడు బేరాంబులను పట్టుకుని పోతున్న ఒక జీప్‌కాంగ్ ప్రతిఘటించి తప్పించుకొని పారిపోయినట్లు తెలుస్తున్నది. నేటిరాత్రి సైగాన్‌లో దౌర్జన్యకాండలను ప్రారంభించటానికి పథకం వేసుకున్న ముగ్గురు 40 మందిలో అతనొకడని అతడు చెప్పినమాటలవల్ల తెలిసింది.

క్రిందటివారం జరిగిన సైనిక పోరాటంలో 5 గురు మరణించారని, 20 మంది గాయపడ్డారని సమాచార అధికారి తెల్పినట్టు ఒక వార్తా సంస్థ ప్రకటించింది. ఇంతకుముందు ప్రభుత్వం, బౌద్ధ విద్యార్థులమధ్య జరిగిన సంఘర్షణలలో అరెస్టు చేయబడిన 150 మంది అధ్యాపకులు విద్యార్థులు మేధావులు విడుదలకు అధికారులు ఉత్తర్వు చేశారు.

పోప్ సంతాపం

వాటికన్ సిటీనుండి పోప్‌పాల్ దీన్‌జం సోదరుడైన హ్యూ ఆర్చిబిషప్ దీన్‌థక్‌కు దీన్‌జం మృతిపట్ల సంతాపాన్ని వెలిబుచ్చుతూ స్వయంగా ఒక సందేశాన్ని పంపారు.

విమానం కూలి నలుగురి మృతి

బెంగుళూరు, నవంబర్ 3: నలుగురు కూర్చోటానికి అవకాశంవున్న విమానం ఒకటి మైసూర్ సమీపంలోని మెండకల్లి విమానాశ్రయంవద్ద లూప సాయంత్రం కూలిపోయినప్పుడు, విమానచోదకుడు, అందులో ఉల్లాసయాత్రం' చేస్తున్న ముగ్గురు ప్రయాణీకులు మరణించినట్లు రాత్రి యిక్కడికి అందిన వార్త మానాన్నిబట్టి తెలియవచ్చింది.

ఈ విమానం ప్రభుత్వ వైమానిక పాఠశాలదని యీ వార్తలు పేర్కొన్నాయి.

అందులోని ప్రయాణీకులు ముగ్గురూ దసరా ఉత్సవాలకు వచ్చినవారని భావించబడుతున్నది.

ఈ విమానచోదకునిపేరు ఎం. వి. రాధాకృష్ణయ్య అనీ మిగతా ముగ్గురు మైసూర్ నగరవాసులనీ, వారిపేర్లు శ్రీయుతులు ఉస్మాన్, జలాల్‌బేగ్, ఉమర్‌అలీ తెలుస్తున్నది.

దసరా ఉత్సవాల సందర్భంలో యీ విమానం ఉదయం 6 గంటలకు విమానాశ్రయంనుంచి బయలుదేరి అది ఏ విధంగా ప్రమాదానికి లోనైందీ తెలియటంలేదని యీ వార్తలు సూచించాయి. విమానం బాగా దెబ్బ తిన్నది.

రాయబారి అరిస్టోవ్‌కు గౌరవబిరుదు

మాస్కో, నవంబరు 3: దేశానికి, కమ్యూనిస్టుపార్టీకి చేసిన అసమానసేవలకు పొలెండ్‌లో రష్యా రాయబారిగా పనిచేసున్న శ్రీ ఎవర్నీ అరిస్టోవ్‌కు నేడు 'ఆర్డర్ ఆఫ్ లెనిన్'ను బహూకరించారు. ఈ విషయాన్ని మాస్కో రేడియో ప్రకటించింది.

వారి 60 వ జన్మదినోత్సవంనాడు బహూమతి ప్రదానం జరిగింది.

తలనొప్పి వలన ప్రోగ్రాము పాడయేది...

సారిడన్ 'రోష్'

నొప్పిని పోగొట్టును, నేదదేర్చును, నవోత్సాహము కలిగించును



సారిడన్ నొప్పులనుండి త్వరితముగా, నిరపాయముగా. నిశ్చయముగా స్వస్థత కలిగించును. తలనొప్పి, ఒంటినొప్పి, పంటినొప్పి, జ్వర విహ్నములు. మామూలు అస్వస్థతలకు సారిడన్ వేసుకోండి. పెద్దవారికి 1 బిళ్ళ; పిల్లలకు ½ నుండి ¼ బిళ్ళ వరకు.

ఒకే సారిడన్ బిళ్ళ చాలును
ఒక బిళ్ళ ఖరీదు 13 నయా పైసలు

'రోష్' తయారు
ఏకైక డిస్ట్రిబ్యూటర్లు: వాల్టాస్ లిమిటెడ్

(WT-VT-4799)

దక్షిణ వియత్నాం విప్లవం

ఇప్పుడు వ్యాఖ్యానం చేయరాదని నెహ్రూ సలహా

జైపూర్, నవంబర్ 4: ఇటీవల ప్రభుత్వాధికారం సైన్యం కైవసమైన దక్షిణ వియత్నాంలో పరిస్థితి త్వరితగతిగా మారిపోతుందని ఈసమయంలో ఏలాంటిఅభిప్రాయాలు వెల్లడించడం మంచిదికాదని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ ఇవ్వాళ అఖిలభారత కాంగ్రెస్ సంఘ సమావేశంలో చెప్పారు. "అయితే ఇదివరకునుంచి దక్షిణ వియత్నాం ప్రజల పట్ల మనకు సానుభూతి ఉన్నది. ఇ ముందు కూడా ఉంటుంది" అని ప్రధాన మంత్

గంటల పంచాంగం

శ్రీ శోభకృన్నామ సం॥ అధిక కార్తిక
బహుళ షష్ఠి
1963 సం॥ నవంబరు 6 బుధవారం
బ॥ షష్ఠి రా. 1-17; పునర్వసు రా. 3-3; వర్జ్యం ప. 3-32 ల 5-4 కు.
బ॥ సప్తమి నవంబరు 7 గురువారం
గు॥ సప్తమి రా. 12-19; పుష్యమి రా. 2-48; వర్జ్యం ప. 10-58 ల 12-33 కు.

ఆంధ్రపత్రిక

ఒడులేయవి యొనరించిన
పకవర యుపాయము తన మనంబునకగు దా
నొరులకు నవి పేయకునికి
పరాయణము వరమధర్మపథములకెల్లన్.
(మహాభారతము)

శ్రీ శోభకృతు సం॥ అధిక కార్తిక
బహుళ షష్ఠి
బుధవారం

రాజ్యాంగ సవరణ

రాజ్యాంగానికి ప్రభుత్వం తెస్తున్న 17 వ సవరణ విషయమై ప్రజలలో ఆందోళన అధికం అయిపోతున్నది; అందుకు కారణం లేకపోలేదు. ఈ సవరణను గనుక పార్లమెంటు శాసన సభలు ఆమోదించి, అది శాసనం అయితే, అప్పుడు రైతు స్వాతంత్ర్యానికి భూములుకూడా "ఎస్టేట్లు" అయిపోతాయి. దానితో రైతుకు భూమిమీద ఇప్పుడున్న హక్కులు లేకుండా పోతాయి. రైతుకు భూమిమీద ఏ విధమైన హక్కూ లేకుండా చేయడం కోసమే ఈ సవరణ తీసుకురావడం జరుగుతున్నది. అందుకే దీనికి ఇంత వ్యతిరేక ఆందోళన జరుగుతున్నది.

రాజ్యాంగం రైతులకు, ఇంకా ఇతరులకు వారి ఆస్తులను గురించి సంతృప్తికరమైన అధికారాలు ఇచ్చివున్నది. దేశంలో పాటించి అమలు కావలసిన వ్యవహార ధర్మం ఎలావుండాలో భారత రాజ్యాంగంలో నిర్ణయింపబడివున్నది. ఇప్పుడు అధికారంలో వున్నవారికి ఆ ధర్మం ప్రతిబంధకంగా వుండి, దానిని మార్చడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. సమాజన్యాయాన్ని సాధించడంకోసం ఇట్లపని జరుగుతున్నదని వాదిస్తే, అది చెల్లదు. రాజ్యాంగంలో సమాజ న్యాయ సాధన విషయమైన అంశాలను చేర్చినప్పుడే, ప్రజలహక్కులకు భంగకరమైన అంశాలనుకూడా ఉల్లేఖించడం జరిగింది; అందుచేత అప్పుడు లేని సమాజన్యాయం ఇప్పుడు కొత్తగా పుట్టించండం అది అర్థం లేని విషయం.

కాబట్టి ఇప్పుడు రైతులను శ్రీమాన్ రాజగోపాలాచారి గారు విజయవాడ సభలో అన్నట్లు "పట్టి ఎద్దులను" చేసి ఈ సవరణను తీసుకురావడానికి కారణాలు వేరే ఏవో వుంటాయి. అవి దేశపాలకులు ప్రచారంచేసే సామ్యవాదానికి సంబంధించినట్టివి. ఈ సామ్యవాదంలో రైతును "సన్యాసి"గా మార్చడం ప్రధాన ధర్మమేమో అనిపిస్తుంది. అందుకు రాజ్యాంగం ఒప్పుకోడం లేదని న్యాయస్థానాలు తీర్పులు ఇస్తున్నాయి. ఇప్పుడు ఈ 17 వ సవరణకు కారణమైన కేరళ హైకోర్టు తీర్పు అటువంటిదే. దానిని తప్పించుకోడానికి ప్రజలు, ప్రజాప్రతినిధులు ఆమోదించిన రాజ్యాంగ ధర్మాన్ని నేరాయిడానికి ఈ సవరణ తలపెట్టినట్లు స్పష్టపడుతుంది.

ఇట్టి సవరణలకు సంబంధించిన విషయ పరిజ్ఞానం ప్రజలలో లేదు గనుకనూ, రైతాంగంలో అధిక సంఖ్యాకులు విద్యాగంధం లేనివారవడంచేతా పరిపాలన సాగిస్తున్న రాజకీయపక్షం యథేచ్ఛగా ప్రవర్తించేవీలు లభిస్తున్నది. కాని అట్టి విపరీతమైన పద్ధతులు నిరవధికంగా సాగడం ఎవరికీ క్షేమంకాదు. ప్రజలకువున్న హక్కులను రక్షించడం ప్రభుత్వానికి, పరిపాలకులకు బాధ్యతగానివాటిని భక్షించడం మాత్రంకాదు. ఈ 17-వ సవరణ ప్రజల హక్కులను అరికట్టే సవరణ. రాజ్యాంగ ధర్మాన్ని వక్రంచేసే సవరణ. కాబట్టి దాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవడం అటు ప్రజలకు, ప్రభుత్వానికీకూడా క్షేమప్రదం.

ధాన్య సేకరణధర రు. 2 ల హెచ్చింపు

రాష్ట్రప్రభుత్వ సూచన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 3: రాష్ట్రంలో వరిసేకరణ ధరను వరకు నాణ్యతనుబట్టి రు. 1—50 నుండి రు. 2 లకు పెంచాలని రాష్ట్రప్రభుత్వం ఇదివరలో భారత ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. ఈ సిఫార్సును పునరుద్ఘాటించడానికి రాష్ట్రప్రభుత్వం నిశ్చయించుకున్నదని ఆహార, వ్యవసాయమంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి నే డిచ్చట వెల్లడి చేశారు. కేంద్రం నిర్ణయించిన ప్రస్తుత సేకరణ ధర వరకు రకాలనుబట్టి రు. 16.50 నుండి రు. 21.50 వరకు ఉన్నది.

ప్రస్తుత వరిసేకరణ ధర ఉత్పత్తిదార్లకు నష్టాన్ని కల్గిస్తున్నదని అందువల్ల ధరను పెంచాలని మంత్రి అన్నారు. జాతీయాభివృద్ధి సంఘం సమావేశంలో ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి ధరను పెంచవలసిందిగా విజ్ఞప్తి చేస్తారని వారు సూచించారు.

ఇటీవలి మాసాల్లో ఆహారధాన్యాల ధరలు కొద్దిగా హెచ్చినట్టు వారు పేర్కొన్నారు. తీర ప్రాంతాలను వరదలు ముంచెత్తినప్పటికీ, రాష్ట్రం మొత్తం మీద వ్యవసాయోత్పత్తి పరిస్థితి సంతృప్తికరంగా ఉన్నదని వారు తెల్పారు. ఈ ఏడాది ఉత్పత్తి క్రిందటేడుకన్నా ఎక్కువగా ఉంటుందనే విశ్వాసాన్ని వారు ప్రకటించారు. తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలలో పంట పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉన్నదని, సర్కార్ జిల్లాల్లో వరదలు సభవించినప్పటికీ పంటలు బాగా తగ్గిపోవని వారు తెల్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో 2.5 లక్షల టన్నుల బియ్యం సేకరణకు లక్ష్యం వేసుకున్నారు. అందులో సుమారు 2 లక్షల టన్నులు డిశంబరు 1963 ఆఖరుకు సేకరింపబడగలవని మంత్రి చెప్పారు.

నవంబరు 14

ప్రతిజ్ఞాదినంగా జనసంఘ్ పాటింపు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 4: దేశంపట్ల ప్రజలకున్న గౌరవభావాన్ని పెంపొందింపజేయటానికీ, చైనా దురాక్రమణదారులను ఎదిరించడానికి ప్రజలకు కల కృతనిశ్చయాన్ని చాటిచెప్పటానికి నవంబరు 14 వ లేదిని ప్రతిజ్ఞాదినంగా పాటించాలని ఆంధ్రప్రదేశ్ జనసంఘ్ నిశ్చయించింది.

ఈ సందర్భంలో పట్టణ జనసంఘ్ తరపున ఇచ్చట ఒక బహిరంగసభ జరుపబడుతుంది.

నల్గొండ వ్యవసాయ విక్రయసంఘం

కార్యాలయ భవనానికి శంకుస్థాపన

హైదరాబాదు, నవంబరు 4: గత గురువారంనాడు రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి నల్గొండలోని వ్యవసాయ విక్రయ సంఘం కార్యాలయ భవనానికి శంకుస్థాపన చేశారు. విక్రయసంఘం రు. 20,000 ఖర్చుతో నిర్మించిన షెడ్డులకు వారు ప్రారంభోత్సవం చేశారు. నల్గొండ జిల్లా కాంగ్రెసు సంఘాధ్యక్షుడు శ్రీ కె. రామకృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు.

ఆహారోత్పత్తికి ఆధునిక పద్ధతులను అవలంబించవలసిందిగా శ్రీ బలరామిరెడ్డి రైతులను ఉద్బోధించారు.

ప్రారంభంలో విక్రయ సంఘాధ్యక్షుడు డాక్టర్ బి. మహర్షిరావు ఈ వ్యవసాయ విక్రయ సంఘానికి అమ్మకంకోసం వచ్చే సరుకు సగటున రు. 65 లక్షలని తెల్పారు. సంఘం రు. 61,000 వ్యయంతో రైతులకు ఇళ్లు నిర్మించిందని, ఇతర సౌకర్యాలను కల్గించిందని వారు చెప్పారు.

నల్గొండ జిల్లా కలెక్టర్ శ్రీ కె. బి. లాల్, జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ జి. ఎస్. రెడ్డి కూడా ప్రసంగించారు.

శ్రీ ఎం. రాజేశ్వర్రావు వందన సమర్పణ కావించారు.

కృష్ణాజిల్లాలో వరదవిభత్వం

బుడమేరు రిజర్వాయరుకు రైతుల ఆందోళన

ఇటీవలి అతివృష్టివల్ల కృష్ణాజిల్లాలో విపరీతమైన నష్టం కలగడానికి ముఖ్య కారణం బుడమేరు వరద. ఇందువల్ల మైలవరం, గన్నవరం, మాచవీడు, గుడివాడ, కైకలూరు తాలూకాలు దెబ్బతిన్నాయి. గుండేరు మురుగు బాగా వచ్చినందున దివి తాలూకా దెబ్బతింది.

ఇంతటి వరద రావడం, ఇంత నష్టం కలగడం సాధారణంగా జరగదు. కాని కలిగినప్పుడు మాత్రం దెబ్బ తీవ్రంగానే ఉంటోంది. అందువల్ల ముఖ్యంగా బుడమేరును అదుపులో పెట్టడానికి ప్రయత్నం జరగవలసి ఉంది.

గుడివాడ తాలూకాలో పెదలింగాల, చినలింగాల, చేటుర్తిపాడు, మోపర్రు, పుట్టగుంటు, జొన్నపాడు, ఇంగిలంపాడు, ఒడ్డిన మెరక గ్రామాలు నీటితో ఆవరించబడ్డాయి. ఈ గ్రామాల వల్లపు ప్రాంతాలలో నీరు ప్రవేశించింది. పుట్టగుంటు హరిజనవాడను ఖాళీ చేశారు. మోపర్రు గ్రామం ముంపు ప్రమాదానికి లోనయ్యే పరిస్థితిలో గ్రామస్థులు గండికొట్టారు. ఈ తాలూకాలో ఏడువేల ఎకరాలకు పైగా పంట పూర్తిగా పాడయింది. మొత్తం ఆయ కట్టులో ఇంచుమించు మూడవ వంతు రాలిక తగ్గుతుందని రైతులు భావిస్తున్నారు. ఆకాల, అతివృష్టి వల్ల వంటలు మరీ పాడయ్యాయి. దెబ్బలలోని పంట ఎంతో బాగా ఉన్నదని ఈ ఏడు రైతులు ఎంతో సంతోషించారు. కాని ఈ వరద రైతులను దుఃఖ భాజనులను జేసింది. పుట్టగుంటలో ఒక రైతు ఈ ఏడు తనకు రు 30 వేల కిమ్మత్తుగల పంట పండగలదని ఆనందపడగా ఈవరదవల్ల మూడు వేల రూపాయలకన్నా ఎక్కువ పంట రాని పరిస్థితి ఏర్పడింది. అంటే ఇది వ్యవసాయ పనులకైనా సరిపోదన్నమాట! దీనికితోడు వంట తెల్లకంకి కూడా వేయడం.

గుడివాడ తాలూకాకు మూడు విధాలుగా దెబ్బతగిలింది. ఏలూరు కాల్వకు వచ్చిన బుడమేరు అదనపు నీటిని మురుగుల ద్వారా వదలివేయడం, బుడమేరు ఎదురు తన్నడం, ఏలూరు కాల్వకు గండ్లు పడడం.

పరిపంటస్థితి మారిదిగానే రహదార్ల పరిస్థితి కూడ అధ్వాన్నంగా తయారయింది. ఎక్కడికక్కడ రాకపోకలు ఆగిపోయాయి. రోడ్లన్నీ జలమయం అయ్యాయి. కొన్ని చోట్ల రోడ్లపై నాలుగడుగుల లోతు వరకు నీరు ప్రవహించింది.

'గురక' చేపవల్ల బసంగికి నష్టం

ఈ ప్రాంతంలో వంట జరు లోజ పాటు నీటిలో మునిగి ఉంది. ఇప్పుడిప్పుడే వరి పాలుపోసికొంటోంది. దీని ముంపువల్ల తాలు అవుతాయి. ఎర్రదీరు ప్రవహించిన చోట గింజ అంతా చాలు అయిపోతుందని రైతులు చెప్పారు. అయితే కోతకు సిద్ధంగా ఉన్న బసంగికడ బాగుంటుందనుకునే వీలు లేదు. ఏమంటే— 'గురక' అనేరకపు చేప వరిగింజలను నీటిలో తాసి పారేస్తుందట. ఇందువల్ల ఈ వంటకూడ దెబ్బతింటుంది. ఈ విధంగా అన్ని విధాల వంటలు పాడయ్యాయి.

కైకలూరు తాలూకా దుస్థితి

పోతే— కైకలూరు తాలూకా పరిస్థితి మరీ హీనంగా ఉంది. ఈ ప్రాంతం కొల్లేరుకు దగ్గరగా ఉన్నందున పైనున్న ప్రాంతాలనుంచి నీరు ఇక్కడికే ప్రవహిస్తుంది. అందుచేత మరీ నష్టానికి గురి అయింది. ఈ తాలూకాలో బుడమేరుకు రెండు ప్రక్కల గ్రామాలూ బాగా దెబ్బతిన్నాయి. బుడమేరుతోపాటు చంద్రాయి మురుగు కాల్వ మున్నగు మధ్యరకం మురుగు ఏరులు కూడ పొంగడంవల్ల విపరీతమైన నష్టం కలిగింది. ఈ తాలూకాలోని అనేక గ్రామాలలో వరదనీరు వంటకు నేటికి రెండు మూడడుగుల ఎత్తుఉంది. పండి చేతికి వచ్చిన వంట ఈసగాని సక్కంగ పాలుజేసి నట్లయిందని రైతులు ఆందోళన పడుతున్నారు.

బసంగి వంట పండి, కోతకు సిద్ధంగా ఉంది. కొన్ని గ్రామాలలో ఈ వంటను కోసి పనమీద డించారుకూడ. పనమీద ఉన్న వంట నీటిలో తేలిపోయింది. అందువల్ల గింజ మొలకెత్తుతుందేమోనని రైతులు భయపడుతున్నారు. కొన్ని చోట్ల బసంగి కుప్పలు వేశారు. కాని కుప్పలు ఇంచుమించు తొడలోతు నీటిలో మునిగాయి. అందుచేత ఆ యెత్తు మేరకు వంట పాడయి పోవచ్చు.

చుట్టూ సీరే: కాని మంచినీటి కొరత

ఇక ఈ తాలూకాలో లంక గ్రామాస్థితిని ఊహించడనే దుర్భరం. ఇంగిలంపాకలంక ఇలపర్రు, మేడెన్న వెంకటాపురం, ఒడ్డి గూడెం మున్నగు గ్రామాలకు తక్కిన ప్రాంతంతో సంబంధమేలేదు. కైకలూరు సమీపం నుంచి అంతా సముద్రంగా ఉంటుంది. ఈ గ్రామాలు మునిగిపోయాయో, ప్రజలు కొట్టుకు పోయారో, ఏమిజరిగిందో కూడ తెలియని పరిస్థితి ఏర్పడింది. వర్షాలు తగ్గి వారం రోజులు కావచ్చినా ఈ గ్రామాలకు పడవలమీద వెళ్లడం తప్ప గత్యంతరంలేదు. వంటలపై సుమారు మూడు అడుగుల వరకు నీరు ప్రవహిస్తోంది. బుడమేరువరదగట్టు ఈ గ్రామాలకుపై భాగాన వరకు మాత్రమే ఉన్నాయి.

ఈ అంక గ్రామాలకు గత బుధవారం వరకు అధికారులు కాని, అనధికారులు గాని ఎవరూ వెళ్లలేదు. బుధవారంనాడు తహసీల్దారు వెళ్లి పరిస్థితిని పరిశీలించారు. గుడివాడ రోటరీక్లబ్బువారు పడవలలో వెళ్లి పాలపొడిని పంచిపెట్టారు. ఈ గ్రామాలలోని నూతులన్నిటిలోనూ వరదనీరు చేరింది. అందువల్ల త్రాగేనీరు కరవయింది తమచుట్టూ నీరు ఉన్నా, మంచినీటికి నీరు నోచుకోలేదు. గత్యంతరంలేక ఆ వరద నీటినే త్రాగుతున్నారు. ఈ గ్రామాల పరిసరాలన్నీ దుర్వాసన. అందుచేత అక్కడ కలరావంటి అంటువ్యాధులు సోకే అవకాశం ఉంది. అధికారులు వెంటనే ఈ గ్రామస్థులను మెట్టప్రాంతాలకు తీసుకువచ్చి, మంచి వైద్యసహాయం చేయవలసి ఉంది.

మురుగువనర్లు: ప్రభుత్వ నిర్లక్ష్యం

ఈ సంవత్సరం కురిసిన వర్షం అసాధారణమయినదే. అయితే మురుగుకాల్వలు మంచిస్థితిలో లేక, మెరకపట్టి ఉన్నందున ఈ ప్రమాదానికి మరికొంత చేయూత ఇచ్చినట్లయింది. ఎంత వర్షం కురిసినా, ఎప్పటి మురుగును అప్పుడు లాగివేసే స్థితిలో మురుగు కాల్వలు ఉంటే, ఇంత దుస్థితి కలగబోదు ఉండేదని కార్యకులు భావిస్తున్నారు. ఈ మురుగుకాల్వలను ప్రతి సంవత్సరమూ త్రవ్వి, పరిస్థితిలో ఉంచకపోతున్నందున తమకు ప్రతిసారీ ఎంతో నష్టం కలుగుతోందని రైతులు అన్నారు. ఈ కాల్వలను పరిశుభ్రపరచాలని తాము ఎంత ఆందోళన జరుపుతున్నా ప్రభుత్వం లక్ష్యపెట్టలేదని వారు బాధపడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం శ్రద్ధవహించి, ఈ విషయంలో తగుచర్యలను వెంటనే తీసికోవలసి ఉంది. లేదంటే ఇంటకు సేదిని నిలిపివేసి అయినా, ఈ మురుగులను తొలగించడానికి రైతులు సుముఖంగా ఉన్నారు.

మైలవరం సమితిప్రాంతం: 10 వేల ఎకరాల వంట నాశనం

ఇంత ప్రమాదం గత 30 సంవత్సరాలలోను కలగలేదని మైలవరం ప్రాంత ప్రజలు అన్నారు. ఇంచుమించు ఈసమితి ప్రాంతం అంతా వరదనీటితో ఆవృతమైంది. కొన్ని గ్రామీణప్రాంతాలలో 10 అడుగుల నీరుకూడా ప్రవహించింది. గ్రామాలకుమధ్య ప్రయాణంచేసే వీలు లేకపోయింది. బుడమేరు వేగం చాలా హెచ్చుగా ఉన్నందున వరదకట్లకు అనేక గండ్లు పడ్డాయి. పాడయిన చెరువులకు, నీటిపారుదల కాల్వలకు లెక్కలేదు. సుమారు పదివేల ఎకరాలలో వంట పూర్తిగా నాశనమైపోయింది అంచనా. వెలగపర గ్రామానికి దగ్గరగా వరదకట్టకు నాలుగు గండ్లు పడడంవల్ల ఈ గ్రామం బాగా దెబ్బతింది. ఒక గండి 400 అడుగులు, మరొకటి 250 అడుగులు, ఇంకొకటి 300 అడుగులు ఉంది.

ఈ వరదవల్ల ఈ సమితిప్రాంతంలో సుమారు మూడు ఇళ్లు కూలిపోయాయనీ, 50 వరకూ పశువులు కొట్టుకు పోయాయనీ తెలిసింది.

ఇదే విధంగా గొల్లమాడుసమితి ప్రాంతం కూడ దెబ్బతింది. బక్కంపూడి, కొత్తూరు, తాడేపల్లి, ప్రభాబాద్ గ్రామాలకు బయటిప్రపంచంతో సంబంధం లేకుండా పోయింది. ఈ గ్రామాలలో వేలాది ఎకరాలలో వంట సుమారు అయిదడుగుల ఎత్తు నీటిలో మునిగిపోయింది.

ఎంతో వ్యయప్రయాసలకోర్చి పెంచిన పైరు వేలికివచ్చే సమయంలో దెబ్బతిన్నందున రైతులు మరీ బాధపడుతున్నారు. ఈ ఏడు తొలకరివర్షాలు లేనందున మెట్ట పంటలు రాష్ట్రం అంతటా దెబ్బతిన్నాయి. మాగాణి ప్రాంతాలలో చెరువులకు నీరు అందనందున నాట్లు సకాలంలో పడలేదు. డెల్టాప్రాంతంలో కూడ వర్షాభావంవలన నేతనాట్లు వేశారు. అందువల్ల నేతపరి పైరుకు తెగుళ్ళవల్ల నష్టం సంభవించింది. సరిగా సమయంలో భారీ వర్షాల వల్ల పండిన వంట దెబ్బతింది. ఈ విధంగా నష్టం సంభవిస్తూంటే పాలాలను వదలి పోవలసిందేనని రైతులు అంటున్నారు.

బుడమేరుకు రిజర్వాయరు అవసరకత

ఇలాంటి విపరీతమైన నష్టం ప్రతి ఏడాదీ కలగకపోయినా, కలిగినప్పుడు తట్టుకోలేనంతగా ఉంటోందని గ్రామస్థులు అన్నారు. ఇటువంటప్పుడు శిస్తు రెమిషన్, ఇతర వ్యవస్థనపోయాలు చేసి వూరుకొనడం కన్నా, శాశ్వతంగా ఈ ప్రమాద నివారణకు ప్రభుత్వం పూనుకోవాలని వారు కోరుతున్నారు. బుడమేరుకు రిజర్వాయరును కడితే, ప్రమాదాన్ని చాలవరకు తొలగించవచ్చునని, దీనివల్ల డెల్టాప్రాంతం సురక్షితంగా ఉండగలదనీ రైతులు అభిప్రాయపడుతున్నారు. అయితే రిజర్వాయరు నిర్మాణంవల్ల కలిగే భిన్నాభిప్రాయాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి సందేహం వెలిబుచ్చారు. రిజర్వాయరువల్ల ఒక్క వరదను నిరోధించడమే కాక వరిపంటే ఎకరాలలో అదనంగా సాగుచేయడానికి కూడ అవకాశం కలదని ఇంజనీర్లు తెలుపుతున్నారు. బుడమేరుకు వరద ప్రతి ఏడూ రాకపోయినా, వచ్చినప్పుడు మాత్రం ఎప్పుడూ నిండు వంట కాలంలోనే వస్తోంది అందువల్ల వంట బాగా దెబ్బతింటోంది. ఈ దృష్ట్యా కూడ బుడమేరు అదుపులో పెట్టవలసి ఉంది. ఈ రిజర్వాయరునుగురించి సందేహించవలసిన పనిలేదనీ, నష్టంతో పాలిస్తే కర్మాణమే లాభకరమనీ కేంద్రమంత్రి డాక్టర్ కె. ఎల్. రావు అన్నారు. పైగా ఈ వరదల వల్ల ఆహారధాన్యాల ఉత్పత్తికూడ దెబ్బతింటోంది.

గుండేరు మురుగు: దివితాలూకా ముంపు

భారీవర్షాలవల్ల గుండేరు మురుగు బాగా వచ్చింది. గన్నవరం, దివి, బందరు తాలూకాలద్వారా గుండేరు వెడుతోంది. దీనివల్ల దివితాలూకాలో మాడేరు, నుంగపూరం, లంపల్లి, బోగురెడ్డిపల్లి, రామవరపేట, ఎండుపుదురు గ్రామాలు, బందరు తాలూకాలోని నుల్లచేలు, గుండుపాలెం, తిమ్మాపురం, నెలకుర్రు, కోనగ్రామాలలో పదివేల ఎకరాలలోని వంట పాడయింది; అయిదువేల ఎకరాలలో వంట పూర్తిగా పాడయింది. ఈ ప్రాంతంలోని పొలాలక్కుళ్ళు పూర్తి తీరుపేసింది. తెల్లకంకి వేయడంవల్లా, మజుమరీరువల్ల కూడ పాడయింది.

[illegible] నీరు బాగా ప్రవహించింది.

గుండేరు మురుగుకు జీలగలగండినుంచి పాతీరువరకు 12 మైళ్లు పొడవు గట్టు వేసి, మురుగును లోతుచేయడం, తిన్నగా త్రవ్వించడం జరిగితే ఈ తాలూకాలకు ఇంత ప్రమాదం ఉండదనీ, అందువల్ల ఈ పథకాన్ని అమలు చేయడం ముఖ్యమనీ రైతులు భావిస్తున్నారు. ఈ మురుగువల్ల భవిష్యత్తు వచ్చిన ప్రమాదం అటుంచి, ప్రతి యేడూ దీనివల్ల సుమారు ఇరవైవేల ఎకరాం భూమి మునిగిపోతుంది. పైరీతిని గట్టుపేస్తే ఈ ఇరవైవేల ఎకరాలకూ రక్షణ ఏర్పడడమేకాక, మరో పదివేల ఎకరాల భూమిని సాగుచేయవచ్చునటకూడ. ఈ పథకానికి రు 27 లక్షలు ఖర్చు కానుందని అంచనా దీనిని అధికారులు పరిశీలిస్తున్నారని తెలిసింది. క్రిందటి సంవత్సరం ఈ ప్రాంతంలో వాలవరకు రెమిషన్ ఇచ్చారు. ప్రతిసారీ ఈవిధంగా రెమిషన్ ఇవ్వడానికి దుర్గుట్టువేస్తే అటు రైతులకు, ఇటు ప్రభుత్వానికికూడా మేలు కలుగుతుంది.

కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాలలో ముంపువలన నష్టం కలగకుండా కొల్లేరులోని వరదనీటిని వెంటనే సముద్రంలోనికి పోయేందుకు వీలుగా ఉప్పుటేరును వెడల్పుచేసి, తిన్నగా త్రవ్వించే సమగ్రపథకాన్ని అమలు జరుపవలసి ఉన్నదని మాజీ పార్లమెంటుసభ్యుడు శ్రీ మండలి వెంకటకృష్ణారావు అన్నారు. దీనివిషయమై శ్రీ కె. ఎల్. రావుకు ఆయన విజ్ఞప్తి చేయగా, ఉప్పుటేరుపథకాన్ని కేంద్ర ఇంజనీర్లు పరిశీలిస్తున్నారని, రాష్ట్రప్రభుత్వ సహకారం ముఖ్యమనీ, దీనిని నాల్గవ ప్రణాళికలోనయినా అమలు జరపాలని తాము భావిస్తున్నామనీ జవాబు చెప్పారు.

ఉప్పుటేరు వంతెనమీద కొండంగి లాకువరకు వెడల్పుచేయడానికి మూడేళ్ల క్రితం రు 65 లక్షలను రాష్ట్రప్రభుత్వం మంజూరుచేసింది. అయితే ఇంతవరకు రు 25 లక్షలు ఖర్చు అయింది. కాని ఆశించిన ఫలితం కంగలేదని తెలిసింది.

ఈ జిల్లాలో పంట పూర్తిగా పోయిన ప్రాంతం అటుంచి, మిగిలిన పాక్షికంగా దెబ్బతిన్న ప్రాంతాలలో మొత్తంమీద ఎకరానికి బదు బస్తాలవరకు రాలిక తక్కువగా ఉండగలదని రైతులు భావిస్తున్నారు.

జిల్లాకు ఇంత ఘోరవిపత్తు జరిగినా, ఈ జిల్లాకు చెందినవారు రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న ఇద్దరు మంత్రులూ వరప్రాంతాలలో సరిగా పర్యటనచేయక పోవడాన్ని ప్రజలు నిరసిస్తున్నారు. వారిరువురూ ముఖ్యమంత్రితో ఒక్కరోజు పాటు మాత్రం తిరిగి, తదుపరి నియోజకవర్గాలు ఎక్కడకు రాకపోవడం విచారకరమని అనేక గ్రామాలలోనివారన్నారు.

సామ్యవాద స్థాపనకు త్వరితగతిని కృషి

కాంగ్రెస్ నిశ్చయం: జాప్యం ప్రమాదకరమని నెహ్రూ హెచ్చరిక

హైదరాబాద్, నవంబర్ 4:

దేశంలో 'ప్రజాస్వామ్య సామ్యవాదాన్ని' 'శీఘ్రగతిని' నిర్మించేందుకు అఖిల భారత కాంగ్రెస్ సంఘం నేడు తీర్మానించింది. కూడ బెట్టుకోవటమే ప్రధానంగావున్న ప్రస్తుత సమాజ వ్యవస్థస్థానే సామ్యవాద వ్యవస్థను నెలకొల్పుకోవటానికి ప్రజాస్వామ్యంలోనూ, సామ్యవాదంలోనూ విశ్వాసం కలవారంతా బుజాలు కలపాలని ప్రధానమంత్రి నెహ్రూ కోరారు. ఈ మార్పుదల జాగులయితే ప్రజలు సహనం కోల్పోయి, శాంతియుత పద్ధతులను విసర్జించవచ్చునని కూడా ఆయన హెచ్చరించారు.

అఖిలభారత కాంగ్రెస్ సంఘం 'ప్రజాస్వామ్యం-సామ్యవాదం'మీద ముసాయిదా ప్రకటనను, 6 గంటలసేపు చర్చ అనంతరం, సూత్రంగా ఆమోదించింది. ఈ చర్చలో పాల్గొన్న సభ్యులు దాదాపు అందరూకూడా ఇంకా 'తీవ్ర' ధోరణి అవసరమనీ, ఆర్థిక వ్యత్యాసాలను తగ్గించటానికి శీఘ్రచర్యలు తీసుకోవాలనీ కోరారు.

ప్రధాని నెహ్రూకూడా ముసాయిదా ప్రకటన 'కాదనిపించే శీఘ్రగతిని' ప్రతి ఫలించటం లేదనే అభిప్రాయంతో ఏకీభవించారు.

అధ్యక్షుడు దామోదరం సంజీవయ్య ఈ ప్రకటనూ, దీనికి ఉపదాలంబడిన సవరణలనూ ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాల సభ్యులకూ, అఖిలభారత కాంగ్రెస్ సంఘం సభ్యులకూ అభిప్రాయార్థం పంపుతామని ప్రకటించారు. ఆటుపైన అన్ని ప్రతిపాదనలూ పరిశీలించి, భువనేశ్వర్‌లో జరిగే కాంగ్రెస్ మహాసభకు ఒక నికరమైన ప్రకటనను సమర్పించేందుకు ఒక ప్రత్యేక సంఘం ఏర్పడవచ్చునని తెలిసింది.

ఈ ప్రకటనను సభముందువుంచిన దేశీయ వ్యవహారాలమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా ప్రతిపాదికి 1975 నాటికి కనీసపు సరాసరి సమకూర్చాలనే ఆశయం విప్లవాత్మకమైనదని అన్నారు.

గుత్తాధిపత్యం తొలగాలి

ఈ ప్రకటనపై జరిగిన చర్చలో శ్రీ బిజూ పట్నాయక్, శ్రీ పి. కె. కృష్ణమీనన్ దేశంలో గుత్తాధిపత్యం తొలగాలన్నారు. దేశంలో 'లెక్కకుంటి సొమ్ము' కొన్ని వేల పట్టుల పుట్టుకనీ, ప్రయివేటువ్యక్తులచేతుల్లో 'లక్షకోట్ల' ఆస్తులుగా పేరుకుపోవడం 'పోటీ ప్రభుత్వం' వుండటం వంటివనీ, కనుక దీనిని నిర్మూలించాలనీ వారు అన్నారు.

రాజస్థాన్‌కు చెందిన శ్రీ మాణిక్యలాల్ వర్మ కాంగ్రెస్‌వాదులు సామ్యవాద సిద్ధాంతాలను నిత్యజీవితంలో అచరించాలనీ, నెలకు ఎయ్యిరూపాయలకు మించి ఆదాయమూ, లేదా 30 ఎకరాలకుమించి భూమి లేకుండా చూసుకోవాలనీ, ఇపరిమితి మీరివున్నవారిని ఎన్నికలలో కాంగ్రెస్ తరఫున నిలబెట్టరాదనీ అన్నారు.

శ్రీ వి. బి. రాజు పాతికేళ్ళనుంచీ సామ్యవాదం గురించి మాట్లాడుతూనే వున్నామనీ, కాని లక్ష్యసాధనకు చేసిందేమీలేదనీ అన్నారు. శ్రీ సి. ఎం. స్టీఫెన్ (కేరళ) సామ్యవాదాన్ని ఎదుర్కొన్నేందుకు స్వప్రయోజనవర్గులు సన్నద్ధమవుతున్నారనీ, మనం కోరే సామ్యవాదం అంటే ఏమిటో ఆనందిద్దాంగా తెల్పుకొని, దానిని సాధించేందుకు నిర్దిష్ట కార్యక్రమాన్ని చేసుకొని, కార్యకర్తలకు శిక్షణ ఇవ్వాలనీ అన్నారు.

శ్రీ వి. కె. కృష్ణమీనన్ ఉత్పత్తి, పంపిణీ సాధనాలు సమాజపరం అయితే తప్ప సామాజిక వ్యవస్థ సామ్యవాద స్వభావం సంతరించదన్నారు. మనకున్నది పెట్టుబడిదారీ ఆర్థికవ్యవస్థ అన్నది ముందు గుర్తించాలి. మన కర్తవ్యం ఈ పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థను ప్రజాస్వామ్య సామాజిక వ్యవస్థగా మార్చుకోవటమే. ఆ పనిని మన ప్రజాస్వామ్య సంస్థలు, సంప్రదాయాలకూ, మన గాంధేయ ఆశయ ఆదర్శాలకూ అనుగుణంగా చేసుకోవాలి. ఇటువంటి దేశానికి సామ్యవాద సామాజిక వ్యవస్థే శరణ్యం.

దేశంలో సంవత్సరకొద్దిమంది చేతులలో విపరీతంగా కేంద్రీకృతమై వుంది. అది జనసామాన్యానికి పంపిణీ అవటమేకాక, ఒకపోటీ ప్రభుత్వం లాంటిదాన్నే తెచ్చిపెడుతుంది. అందుచేత మనం గుత్తాధిపత్యాన్నితొలగించి అనిలటంటూ వుంటే, అదేదో సిద్ధాంతాలను ఏకరువు పెట్టే ధోరణిలోనదీ, లేక ఎవరో భాగ్యవంతులై వున్నారన్న అసూయతోగానీ అటున్నామని భావించరాదు. ఆర్థికవ్యవస్థలో అవ్యవస్థాలు రాజకీయాధికార స్వరూప స్వభావాలను కూడా మార్చివేస్తాయి అంటేకాదు గుత్తాధిపత్యం లయస్థాంతంవలె ఆర్థిక సామ్రాజ్యవాదాన్ని అతిక్రమిస్తుందికూడాను, మనదేశంలో ప్రయివేటు యాజమాన్యంలోగల బ్యాంకింగు వ్యాపారంలో నాలుగింట మూడువంతులు 20 ప్రముఖ బ్యాంకులవరమైవుంది. ఈ 20 బ్యాంకులకు 188 మంది డైరెక్టర్లు వున్నారు. ఈ 188 మందికి వివిధ పరిశ్రమలలో 1640 డైరెక్టరు పదవులు వున్నాయి. దీనినిబట్టి వారి చేతులో ఎంత ఆర్థిక శక్తి వున్నదో తెలుసుకోవచ్చు గుత్తాధిపత్యం విషయంలో ఒక సుగుణమేమిటంటే దానిని జాతీయం చేయటం సులభం అ

ఆంధ్ర విశ్వవిద్యాలయం :

బి. ఎ. సెప్టెంబరు పరీక్షా ఫలితాలు

వాల్తేరు, నవంబర్ 4 : 1963 సెప్టెంబర్ మాసంలో జరిపిన క్రింది పరీక్షలలో క్రింది నెంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు.

బి. ఎ.

(పాతనిబంధనలు)

పార్టు I

ప్రథమశ్రేణి : లేరు.

ద్వితీయశ్రేణి : లేరు.

తృతీయశ్రేణి : 1402 04 11 13 17 22 23 24 26 27 42 60 61 62 63 66 67 68 69 70 72 73 79 83 84 1503 04 07 09 10 12 13 14 15 17 19 21 22 23 51 52 53 54 56 58 60 62 63 65 71 73 78 97 1612 21 25 26 30 32 33 35 38 39 40 41 42 57 63 65 66 68 71 73 76 77 89 90 91 1710 11 12 14 15 16 59 60 66 67 70 73 74 76 79 84 87 88 90 91 96 97 97 (ఎ) 98 99 1800 07 10 11 12 14 18 19 21 22 23 24 25 30 31 32 34 36 38 (ఎ) 83 92 95 (ఎ) 96 97 98 99 1900 20 21 22 23 24 26 46 47 49 50 52 54 58 59 60 62 63 67 69 72 73 74 77 79 81 82 83 85 89 1990 91 2035 38 39 56 57 60 61 62 64 67 68 69 72 73 74 75 76 78 81 82 83 84 86 87 2107 08 12 13 14 16 20 21 22 37 40 43 48 49 51 54 58 59 62 64 76 77 82 98 2200 24 26 27 28 2 30 34 37 42 43 44 45 55 72 73 75 76 77 84 85 23 2 05 06 07 10 13 16 17 19 23 24 25 27 35 37 39 39 (ఎ) 41 75 77 78 80 82 83 85 87 94 95 96 97 2417 18 26 27 28 29 30 55 57 60 62 63 65 66 69 70 73 74 75 76 79 82 84 85 88 91 93 96 98 99 2501 05 06 40 42 43 44 47 66 67 68 69 71 72 73 75 2645 47 48 50 51 54 55 56 57 58 59 60 61 65 66 68 69 71 72 73 74 75 76 77 84 86 88 89 90 92 94 96 2701 03 06 07 08 09 11 13 14 16 17 22 24 42 62 63 64 74 75 76 77 78 80 81 82 84 86 89 90 91 93 94 96 99 2801 02 03 05 07 మరియు 08.

169 మరియు 1956 నంబర్లు గల అభ్యర్థుల పరీక్షాఫలితాలు అపేక్షయబడినవి.

పార్టు II

ప్రథమశ్రేణి : 1504 మరియు 2509.

ద్వితీయశ్రేణి : 1457 1528 1640 1665 1718 70 1843 49 51 54 56 2091 2167 72 2233 65 2417 27 57 2510 19 21 71 2648 2733 63 మరియు 80.

తృతీయశ్రేణి : 1402 04 05 11 13 14 29 30 31 32 34 36 39 44 58 62 63 64 76 77 83 92 1500 01 02 03 45 51 52 54 56 79 81 82 86 93 94 95 1611 12 14 16 17 45 46 47 48 50 63 66 67 68 81 83 88 89 90 91 92 94 1710 11 12 53 59 60 64 65 66 67 71 73 74 75 76 78 79 80 81 82 84 1840 41 42 44 45 47 48 50 51(ఎ) 52 53 55 57 59 60 61 62 88 97 98 99 1919 20 21 23 24 41 46 47 48 49 50 52 54 55 57 58 59 60 95 96 97 98 99 2000 01 02 03 04 05 07 08 09 12 34 35 40 41 57 58 59 88 90 92 93 95 2107 08 20 40 43 68 70 74 76 82 97 98 2200 24 26 27 28 29 31 56 57 58 59 61 62 64 73 74 76 77 78 84 85 86 23 02 03 05 07 08 42 44 45 46 47 48 49 51 53 57 68 74 75 76 98 2400 01 02 04 05 18 26 28 29 32 55 58 61 62 65 66 2511 12 15 16 17 20 30 (ఎ) 40 42 43 44 45 47 51 64 65 66 67 68 69 76 77 (ఎ) 2645 47 50 51 52 53 54 55 56 57 60 2725 26 28 30 31 32 34 36 37 38 40 41 42 43 46 47 48 62 64 75 76 77 78 79 82 83 2809 11 మరియు 12.

1653 1956 మరియు 2739 నంబర్లుగల అభ్యర్థుల పరీక్షాఫలితాలు అపేక్షయబడినవి.

3 వ భాగం-అప్షనల్ గ్రూపులు

గ్రూపు (1) గణితం :

ప్రథమతరగతి : 2024.

రెండవ తరగతి : ఒక్కటీ లేదు.

మూడవ తరగతి : 1479 1480 1684 1893 2414 2533 35 36.

గ్రూపు (3 బి) ఫిలాసఫీ : ప్రథమ, ద్వితీయ, తృతీయ తరగతులలో ఉత్తీర్ణులైనవారులేరు.

గ్రూపు (4) చరిత్ర-ఆర్థిక చరిత్ర (మెయిన్)

ప్రథమ తరగతి : లేరు.

రెండవ తరగతి : 2548.

మూడవ తరగతి : 1402 03 83 85 86 88 1534 35 86 88 90 91 92 1655 56 89 90 92 98 1702 03 04 05 06 07 08 1898 1902 04 05 06 07 09 10 11 14 15 2029 31 33 97 98 2121 25 82 85 90 92 93 94 95 96 2272 73 74 75 76 77 78 79 81 82 2357 58 59 61 62 63 2417 20 21 22 25 2539 (ఎ) 40 42 43 44 45 47 49 50 51 52 53 55 59 61 62 2754 55 56 57 58 59.

ఫలితం నిలిపివేసిన నెంబరు : 1653.

చరిత్ర; అర్థశాస్త్రం

అర్థశాస్త్రం (మెయిన్)

ప్రథమ తరగతి : లేరు.

రెండవ తరగతి 1453 2044 2297 2571 మరియు 2588.

మూడవ తరగతి : 1404 10 42 44 46 49 50 54 92 98 1540 42 43 95 1600 01 03 04 05 06 07 08 57 58 59 1710 12 15 17 18 21 22 24 28 29 30 32 36 37 39 42 43 46 47 48 49 50 1919 20 24 31 32 33 35 36 37 39 2014 17 34 35 38 40 43 49 50 99 2100 01 02 03 04 30 31 33 35 36 2201 03 13 17 18 20 90 91 93 94 95 96 99 2368 69 70 71 73 2426 27 29 30 34 40 41 43 44 2564 65 66 68 69 72 74 75 76 77 77 (ఎ) 81 84 85 87 89 90 91 92 94 96 99 2601 02 03 04 05 06 07 08 09 10 12 14 15 17 18 19 20 21 22 24 26 27 28 32 33 35 37 2762 63 64 65 66 67 68 69 71.

ఫలితాలు నిలిపి ఉంచిన నెంబర్లు : 1726 2105.

తర్వాత ఫలితం ప్రకటించే నెంబరు : 1491.

గ్రూపు (6) భాషలు-ఇంగ్లీషుతోసహా

ప్రథమ తరగతి : లేరు.

రెండవ తరగతి : 2300 2452.

మూడవ తరగతి : 1456 57 58 1545 46 47 50 1611 62 63 1754 56 57 58 59 60 62 63 1876 77 78 91 1941 42 43 44 2051 52 53 54 55 2137 38 39 2222 23 2451 54 55 2640 43 44.

ఫలితం ప్రకటన నిలిపిన నెంబర్లు : 1755.

బి. ఎస్. సి;

(పార్టు I)

ఇంగ్లీషు గ్రూపు (6) బి.ఏ పరీక్షకు హాజరయ్యే ఓ. టి. హోల్డర్.

బి. ఎస్. పి. పార్టు I ఇంగ్లీషు: 1863 2181 2266 2406 2529 2530 2531 మరియు 2815.

తిలేటెడ్ సబ్జెక్టులు : 1583 1865 2096 2173 2181 2267 2268 2356 2529 మరియు 2815.

బి. ఎస్‌సి. డిగ్రీ

(ఓల్డు రెగ్యులేషన్స్)

(పార్టు I లేరు)

(పార్టు II అప్షనల్)

పార్టు 2 ఎ.

(మెయిన్ సబ్జక్టు)

ప్రథమతరగతి : 17 మాత్రం

రెండవ తరగతి : లేరు.

మూడవ తరగతి : 18 31 43 44 45 మరియు 55.

పార్టు 2 బి.

(సబ్సిడియరీలు)

ప్రథమ తరగతి : 17

రెండవ తరగతి : లేరు.

మూడవ తరగతి : 4 6 9 13 మరియు 47.

ఫలితాలు తర్వాత ప్రకటించే నెంబర్లు : 14 20 40



బైపూర్‌లో జరిగిన కాంగ్రెసు ఏ. ఐ. సి. సి. సభలో సభాచేదికపై ఆసీనులైవున్న నాయకులు శ్రీయుతులు లాల్‌బహదూర్ శాస్త్రి, కామరాజ్, బీహార్ ముఖ్యమంత్రి సాహీ, మొరార్జీ దేశాయ్.

17-వ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలి

రాష్ట్ర స్వతంత్రపార్టీ విజ్ఞప్తి: ప్రాథమిక హక్కులను తుడిచిపెడ్తుందని విమర్శ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) విజయవాడ, నవంబరు 4 :

రాజ్యాంగం 17 వ సవరణబిల్లును గట్టిగా వ్యతిరేకిస్తూ. బిల్లును ఉపసంహరించుకోవలసిందిగా కాంగ్రెసు ప్రభుత్వాన్ని కోరుతూ ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ సమావేశము తీర్మానించింది.

రాజ్యాంగం సవరణ బిల్లుకు నిరసనగా రాష్ట్ర స్వతంత్రపార్టీ సమావేశము నిన్న ఇక్కడ ఏర్పాటు చేయబడినది.

రాజ్యాంగం 17 వ సవరణబిల్లును వదిలివేయవలసిందిగా పార్లమెంటుకు సలహా యివ్వవలసిందని ఈ తీర్మానములో జాయింట్ పెలెక్టు కమిటీకి విజ్ఞప్తి చేయడమైనది.

తీర్మానములో ఇలా పేర్కొనబడినది: రాజ్యాంగంలో భారతపౌరులకు హామీఇచ్చిన ప్రాథమిక హక్కులను తుడిచిపెట్టేందు కుద్దేశించబడినది ఈ రాజ్యాంగ సవరణ. తగిన, న్యాయమైన పరిహారం ఇవ్వకుండానే ప్రైవేటు ఆస్తిపాస్తులను స్వాధీనం చేసుకోజూస్తున్నది ఈ సవరణ. పరిహారం నిర్ణయించే విషయం ఎగ్జిక్యూటివ్ అధికారులు ఇష్టానుసారులకు వదిలివేయచూస్తున్నది. కేరళ భూసంస్కరణల చట్టం విషయంలో 'ఎస్టేటు' నిర్వచనం రైతువారి భూములకు వర్తించదని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునుకూడా ఈ సవరణ త్రోసిపుచ్చుతుంది.

రాష్ట్ర శాసనసభలు, పరిషత్‌లు అమోదించిన 144 చట్టాలను న్యాయశాస్త్రాను సారము సక్రమమైనవిగా చేస్తూ, రాజ్యాంగంపై జరిగిన మోసాన్ని 1950 జనవరి 26 వ తేదీనుండి న్యాయశాస్త్ర బద్ధముచేయ చూస్తున్నదీ రాజ్యాంగ సవరణబిల్లు. ఈ 144 చట్టాలు చెల్లవేరవని ప్రకటించబడవచ్చునేనే భయముతో కాంగ్రెసు ప్రభుత్వము యిలా చేస్తున్నది, 'ఎస్టేటు' నిర్వచన పరిధిని దేశంలో 80 శాతం జనభాకు వర్తించేట్టు చేస్తున్నదీబిల్లు."

ఈ బిల్లుకు వ్యతిరేకంగా పార్లమెంటు నియోజక వర్గాలలోని ఓటర్లు తమ నిరసనను చూపాలనీ, బిల్లుకు అనుకూలంగా ఓటుచేయవద్దనే తమ ప్రతినిధులను కోరాలనీ, బిల్లు ఉపసంహరించుకోబడేట్లు తమ పలుకుబడిని వినియోగించ వలసిందిగా తమ ప్రతినిధులను కోరాలనీ సమావేశము కోరింది.

కేంద్ర, రాష్ట్ర స్థాయిలలో రెవిన్యూ కార్యాలయాల వద్దకు, శాసనసభల వద్దకు పాదయాత్రలను జరుపవలసిందిగా ఈ సమావేశము కిసాన్‌లకు ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

ఇటీవల వరదలవల్ల దెబ్బతిన్న రైతులకు ముఖ్యంగా పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరుజిల్లాల రైతులకు తమ సానుభూతిని తెలియజేస్తూ, అవసరమయిన సరంజామా తీసివుచ్చుతుంది.

నిరోధక చర్యలను, ఇతర సహాయ చర్యలను వెంటనే తీసుకోవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తిజేస్తూనూ సమావేశం మరొక తీర్మానాన్ని ఆమోదించింది.

ఈ సమావేశానికి శ్రీ కె. బి. జె. హెగ్డే అధ్యక్షత వహించారు.

ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ జాగర్లమూడి చంద్రమౌళి, రాజాజీ, శ్రీ రంగ (ప్రభృతి నాయకులకు స్వాగతం చెప్పారు. శ్రీ జె. హెగ్డే అధ్యక్షోపన్యాసమిస్తూ రాజ్యాంగం 17 వ సవరణ ప్రజల స్వేచ్ఛకే ఒక సవాల్ అన్నారు. ఈ బిల్లు చట్టమయితే, రాజ్యాంగములోని 3 వ అధ్యాయం (కింద ఇవ్వబడిన ప్రాథమిక హక్కులు వ్యవసాయదారులకు నిలాంటి పరిస్థితులలోను వుండనన్నాయి. సహకార వ్యవసాయ సంఘాలను తెలంకోల్పోవడానికే ప్రభుత్వము ఈ చర్య తీసుకుంటున్నదని యిప్పుడు స్పష్టంగా తెలుస్తున్నదనీ, తృతీయ పంచవర్ష ప్రణాళికలో సహకార వ్యవసాయ సంఘాలకుగాను రు 12 కోట్లు కేటాయించినదనీ శ్రీ హెగ్డే అన్నారు.

శ్రీ రాజగోపాలచారి ఇంకా యిలా అన్నారు : రాజ్యాంగం సవరణ రైతువారీ వ్యవస్థ కంకటకీ చిచ్చుపెడుతుంది. బిల్లులో లక్ష్యాలను ఇదమిత్థంగా చేర్చాలి.

బలమైన ఉద్యమాలన్నీ ఆంధ్రలో ప్రారంభం కావలసిందే. గనుక రాజ్యాంగం 17 వ సవరణకు వ్యతిరేకత ఆంధ్ర పుంజుకుంటున్నదంటే ఆశ్చర్యమేమీలేదు. కాంగ్రెసును వ్యతిరేకించడానికి స్వతంత్రపార్టీ నాయకత్వాన్ని అనుసరించేందుకు ఇతర రాష్ట్రాలు చేపవున్నాయి.

ఆస్తులను కంట్రాక్టులు చేసుకునే స్వేచ్ఛను రద్దుచేయాలని కమ్యూనిస్టుపార్టీ కోరుతున్నది. ఆస్తిపాస్తులంతా ప్రభుత్వానికి చెందాలనీ, అన్ని ఏర్పాట్లు ప్రభుత్వమే చేయాలనీ, వ్యక్తులు చేయరాదనీ, వ్యక్తులకు అభిప్రాయాన్ని వెల్లడించే కంట్రాక్టులు చేసుకునే స్వేచ్ఛ వుండరాదని కమ్యూనిస్టుపార్టీ కోరుతున్నది. కమ్యూనిస్టుల ఈ వధకాన్ని కాంగ్రెసు అనుసరిస్తున్నది.

రాజ్యాంగ రచన సమయంలో ఆస్తిని గౌరవించాలని, పరిహారము చెల్లించకుండా వ్యక్తిగతమైన ఆస్తిని ప్రభుత్వము తీసుకోజూడరని ఖచ్చితంగా అంగీకరించబడినది. కంట్రాక్టు కుదుర్చుకునే హక్కు ప్రతి ఒక్కరికి వుంది. కూడా అంగీకరించబడినది. ఇది రుచించనివారు కొద్దిమంది అప్పుడుకూడా కాంగ్రెసులో వుండినారు. కాని సర్దార్ పటేల్, ఆయన అనుచరులు ఆస్తిని పవిత్రమైనదిగా భావించాలని పట్టుబట్టారు.

ప్రభుత్వము ధర్మముతో నడుచుబడాలి. కాని ధర్మమే సవరించబడుతున్నది.

సమష్టి వ్యవసాయము భూస్వాములను 'ఎద్దులను' చేయడానికుద్దేశించినదే.

భూమిలకు విశ్వసించవద్దు. హిందీ విషయములో ప్రధాని నెహ్రూ తాను యిచ్చిన హామీలను ఉపసంహరించుకున్నారు. గనుక ఇతర మంత్రులలో మనకు విశ్వాసమేలా వుంటుంది.

కాంగ్రెసు, కమ్యూనిస్టు పార్టీలకు సలహాయిచ్చేందుకు అటార్నీ జనరల్ వున్నాడు ప్రజలకు న్యాయవాదుల సంఘాలు 'అటర్నీ జనరల్'గా సలహా యివ్వాలి. ఫీజు తీసుకోకుండా పౌరుల హక్కులను పరిరక్షించాలని కోరుతున్నాను.

భూమి శిస్తును రద్దు చేయాలన్నది స్వతంత్రపార్టీ లక్ష్యము. దేశాన్ని పోషించే వ్యవసాయదారులపై నామమాత్రంగా పిన్నుపనులు చేయాలన్నది మా పార్టీ అభిమతము. ఈ నామమాత్రపుపన్ను యాజమాన్యము నమోదు చేయించుకునేందుకు మాత్రమే.

లభికపన్నుల భారంతో క్రుంగిపోతున్న ప్రజలు విదేశీ దురాక్రమణకు సులువుగా బలికావుతారు. అసమ చూసుకొని దురాక్రమణ జరిపేందుకు చైనా హిమాలయాల వెంపల వేచి వున్నది.

బి. కాం. డిగ్రీ

(ఓల్డు రెగ్యులేషన్స్)

పార్టు I ఇంగ్లీషు

ప్రథమ, ద్వితీయ తరగతులలో ఎవ్వరూ లేరు.

మూడవ తరగతి : 4 14 32 65 69 76 80 97 114 మరియు 126.

తరువాత ఫలితం ప్రకటించే నెంబరు : 112.

పార్టు II (హిందీ)

ప్రథమ, ద్వితీయ తరగతులలో ఎవ్వరూ గెలుపు పొందలేదు.

మూడవ తరగతి : 6 31 65 67 69 70 76 77 97 మరియు 117.

తర్వాత ఫలితం ప్రకటించే నెంబరు—112.

పార్టు III

ప్రథమ తరగతి : లేరు.

రెండవ తరగతి : 32 80.

మూడవ తరగతి : 3 8 16 17 24 33 35 58 99 100 మరియు 118.

గెలుపు— పార్టు 3 ఎ : 15 23 25 35 41 60 70 83 84 98 102 117 మరియు 121.

గెలుపు— పార్టు 3 బి : 9 10 11 12 13 18 19 20 27 30 45 47 48 49 51 56 69 71 74 75 87 89 90 91 92 93 94 95 96 104 105 మరియు 108.

శ్రీలహాస్టల్‌కు దొంగల బెడద

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 5 :—

బీగంపేట బేసిక్ ట్రెయినింగ్ స్కూలు స్త్రీల హాస్టల్‌లో నివసిస్తున్న 263 మంది విద్యార్థినులకు దొంగలబెడద ఎక్కువగావున్నది.

ఈ హాస్టల్ పట్టణానికి దూరంగా వున్నది. హాస్టల్‌కుదగ్గర్లో ఒకఅడవి వున్నది.

కొంతకాలంగా హాస్టల్‌లోని విద్యార్థినుల వస్త్రువులు పోతున్నాయి. మూడురోజులక్రితం ఒక విద్యార్థిని యొక్క ఖరీదైన వాచీని దొంగలు ఎత్తుకునిపోయారు. పోలీసుల రక్షణ వారికి వెనువెంటనే లభ్యంకావటంలేదు. దీనికితోడు బిల్లులు చెల్లించనందున విద్యుచ్ఛక్తి సరఫరా ఆపివేశారు.

గుజరాత్ విద్యాపీఠంలో నెహ్రూ స్నాతకోపన్యాసం

అహ్మదాబాదు, నవంబరు 4: నవంబరు 6 వ తేదీన ప్రధాని శ్రీ నెహ్రూ గుజరాత్ విద్యాపీఠంలో స్నాతకోపన్యాసం యిస్తారు. విద్యాపీఠంలోని మహాదేవ్ దేశాయ్ సంఘసేవా సంస్థకు ప్రారంభోత్సవం జరుపుతారు. వారు అహ్మదాబాదులో ఒక్కరోజు మాత్రమే ఉంటారు.

ప్రధాని కరదీపికతో జరిగే ఒక బహిరంగ సమావేశంలో ప్రసంగిస్తారు. మూగ, బధిర పాఠశాలను సందర్శిస్తారు.

నవంబరు 7 వ తేదీ ఉదయం వారు తిరిగి న్యూఢిల్లీ చేరుకుంటారు.

ఇంకా 20 ఏళ్లకైనా లక్ష్యం చేరగలమా?

"సోషలిజం" తీర్మానంపై ఎ.ఐ.సి.సి. చర్చలో శ్రీ ఢేబర్ ప్రశ్న

జైపూర్, నవంబరు 4:

కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శ్రీ యు.ఎన్. ఢేబర్, నందా ప్రతిపాదించిన తీర్మానాన్ని ఎ.ఐ.సి.సి: బలపరుస్తూ, సామ్యవాదపద్ధతిలో ఆర్థికవ్యవస్థను పునర్నిర్మించడమన్నదే ఇప్పుడు దేశానెదుర్కొంటున్న బృహత్ సమస్యలని, ఎంత మాత్రం ఆలస్యం పనికిరాదని హెచ్చరించారు.

"కాంగ్రెస్ తన ఆర్థికలక్ష్యాన్ని సాధించడానికి వర్గపోరాటం పద్ధతి అనుసరించ దలచలేదు (ప్రజాస్వామ్య పంథాలో ప్రజలను సమీకృతంచేస్తూ సమాజంపట్ల వారిబాధ్యత లేమిటో స్వార్థ (పయోజనా పరులకు తెలియజెప్పటూ గాంధేయ మార్గాలను కాంగ్రెస్ అనుసరిస్తుంది. (ప్రతి ఒక్కరికీ కనీస అవసరాలైన ఆహారం, వస్త్రం, గృహవసతి సమకూర్చడానికి ఒక గడువంటూ ఉండాలి. అయితే (ప్రస్తుతం అభివృద్ధి తీరు గమనించినట్లయితే ఇంకా 20 ఏళ్లకైనా లక్ష్యం చేరవేగడా అని నా భయం. కాబట్టి అభివృద్ధి మరింత వేగంగా సాగాలి."

"ఉత్పత్తి పెంపొందినప్పుడే ధరలను అదుపు చేయవచ్చు. ఉత్పత్తి పెంచడానికి అంగబలం, అర్థబలం సమీకరించి కృషి చేయాలి" అని శ్రీ ఢేబర్ అన్నారు.

కేంద్ర (ప్రభుత్వ మాజీ మంత్రి శ్రీ కె. డి. మాలవీయా. తీర్మానానికి సవరణలు (ప్రతిపాదిస్తూ ఇలా మాట్లాడారు.

ఆర్థికాభివృద్ధి అనుకున్నంతగా పెరగలేదు. సంబంధప్రమేయ కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతమవుతోంది పారిశ్రామిక ఉత్పత్తిశక్తి ఎంతో నిరుపయోగంగా పడిఉంది. పరిపాలన శాఖపై అదుపు నిష్ప్రయోజనమై ఆదేశితికి దారితీస్తోంది, వ్యవసాయోత్పత్తి స్తబ్ధమై పోయింది. ఇటువంటి పరిస్థితిలో (ప్రభుత్వ (ప్రమేయం అవసరం."

వ్యవసాయోత్పత్తికి అత్యధిక (ప్రాధాన్యమిస్తూ, రైతును భూమికి యజమానిగా చేసేందుకు వీలైన (ప్రజాస్వామిక సామ్యవాద సమాజ నిర్మాణానికి నిర్విరామంగా కృషి జరుగుతుంది." అని ఈ (ప్రకటనలో ఉండాలి. ఆహారధాన్యాలు అదితర నిత్యజీవితావసర వస్తువుల ధరలు తగ్గించేందుకు, వాటిలో వ్యాపారాన్ని (ప్రభుత్వం నిర్వహించాలికాదా తీర్మాన (ప్రకటనలో ఉదహరించాలి."

"విస్తృతమవుతున్న (ప్రభుత్వరంగం అవసరాలను తీర్చేందుకు, పరిపాలనాపద్ధతి సిబ్బంది, మేనేజర్లు, సాంకేతిక (ప్రవీణులు ఈ మొదలగువారికి సంబంధించిన ఏర్పాటు సంస్కరించటం అవసరం. 'ఒక బృహత్ కార్యంలో (ప్రజలు ఉత్సాహంగా ముందుకు వచ్చి సహకరించాలంటే, ఇదంతా ఒరూరుగా జరగాల్సిన కార్యంఅన్న అభిప్రాయం తీర్మాన (ప్రకటనలో కన్పించాలి."

"నామ దక్షిణవర్గాల ఉనికినిగురించి చికాకు పడినవారితో నేను ఏకీభవించను. ఈ సంస్థ పుట్టినప్పటినుంచి, అనేకరకాల అభిప్రాయాలు గలవారు అందులో ఉన్నారు. ఇదొక సమష్టి కూటమిలా ఉండేది. పండిత మదనమోహన్ మాలవ్యా, పండితమోతీలాల్ నెహ్రూ భిన్నాభిప్రాయాలుగలవారే. అయినా వారిద్దరిమధ్యగాని, వారి అనుయాయుల మధ్యగాని ఎలాంటి విరోధమూలేదు. ఆ తరువాత పండిత జవహర్‌లాల్ నెహ్రూకు, ఆయన తండ్రికి అభిప్రాయాలు కలిసేవికావు. అయితే చాలామంది కొడుకువైపు చేరవలసినదనిపించి."

మాలవీయ తీర్మానం

జయపూర్, నవంబర్ 2 : కేంద్ర (ప్రభుత్వంలో గనులు, చమురుశాఖ మాజీమంత్రి శ్రీ కె. డి. మాలవీయ, వాణిజ్య పారిశ్రామిక రంగాలను (ప్రభుత్వ యాజమాన్యంలో వుంచవలసిన అవశ్యకతను వివరిస్తూ ఒక తీర్మానాన్ని అఖిల భారత కాంగ్రెస్ సంఘానికి అందజేశారు.

సామ్యవాదాన్ని నిర్వచించే ఆయన తీర్మానం ముసాయిదాను కాంగ్రెస్ కార్యవర్గం చర్చిస్తున్నది.

ఆహార పదార్థాలు, ఇతర నిత్యజీవితావసర వస్తువుల వ్యాపారాన్ని (ప్రభుత్వమే నిర్వహించాలని, వ్యవసాయోత్పత్తి కార్యక్రమానికి అధిక (ప్రాధాన్యమివ్వాలని, దున్నేవానిదే భూమి అని ఆ తీర్మానం నుస్పష్టం చేసిందని తెలుస్తున్నది.

సామ్యవాదంపై అధికార తీర్మానంలో మాలవీయ తీర్మానంలోని ముఖ్యాంశాలు చొప్పించబడితే శ్రీ మాలవీయ ఆ తీర్మానాన్ని ఏ. ఐ. సి. సి. సమావేశంలో (ప్రతిపాదించబోరని అభిజ్ఞవర్గాలద్వారా తెలియవస్తోంది.

గుంటూరు పురపాలక సంఘం ఎన్నికలు

9 వార్డులలో ముఖాముఖి పోటీ

(స్వకీయ విలేఖరి)

గుంటూరు నవంబర్ 4: బుధవారంనాడు జరుగనున్న గుంటూరు పురపాలక సంఘం ఎన్నికలలో పోటీచేయడం (ప్రధానంగా రెండు వర్గాలు ఏర్పడ్డాయి. పౌరపక్షముకు వర్గము. ఈ వర్గములో కాంగ్రెసు, జనసంఘ, స్వతంత్రపార్టీల వారున్నారు. రెండవ వర్గము పట్టణ (ప్రజానమితి; దీనిని కమ్యూనిస్టుపార్టీ నిర్వహించేసింది. కమ్యూనిస్టుపార్టీ ఎన్నికలకు తన అభ్యర్థులను నిలబెడుతున్నది స్వతంత్ర అభ్యర్థులను బలపరుస్తున్నది.

పౌర పక్షము పోటీలేకుండానే రెండు స్థానాలు దక్కించుకున్నా మూడువార్డులకు అభ్యర్థులను నిలపలేదు.

ఈ ఏడాది పురపాలక సంఘం ఎన్నికల్లో (ప్రధానంగా శ్రీ చేబ్రోలు హనుమయ్య, శ్రీ ఎన్. వి. ఎల్. నరసింహారావుగార్ల పేర్లు ఏవమన్నవి. శ్రీ నరసింహారావు మాత్రము ఎన్నికల్లో పోటీ చేయడములేదు.

పట్టణ (ప్రజలు ఇప్పుడు రెండురకాల అభిప్రాయాలు వెల్లడిస్తున్నారు. (1) కమ్యూనిస్టేతర రాజకీయపక్షాలు ఏదో ఒకటి పురపాలక సంఘాన్ని హస్తగతం చేసుకొని, తన కార్యక్రమాన్ని అమలు జరుపాలి. (2) మున్సిపల్ పరిపాలనకు పార్టీ రాజకీయాలతో సంబంధముండరాదు. పూర్తి విజయము సాధిస్తామనే నిశ్చయము ఏ రాజకీయ పార్టీకి లేదు. పౌరపక్షము, పట్టణ (ప్రజానమితి మధ్య పోటీ ఇప్పుడు శ్రీ చేబ్రోలు హనుమయ్య, శ్రీ ఎన్. వి. ఎల్. నరసింహారావుగార్ల మధ్య వ్యక్తిగతమైన పోటీ స్థాయికి దిగజారింది. ఈ ఎన్నికల ఫలితాలనుబట్టి గుంటూరు రాజకీయాల భవిష్యత్‌పరిణామాలు రూపొందుతవి. శ్రీ హనుమయ్యకు శ్రీ జి. పున్నయ్యశాస్త్రి, శ్రీ చావలి సూర్యనారాయణ అండగానిలచారు.

గుంటూరు పురపాలక సంఘంలోని మొత్తం స్థానాలు 36, 19 వార్డులలో ముఖాముఖిపోటీ 9 వార్డులలో త్రిముఖపోటీ జరుగనున్నది. 2 వార్డులలో 4, 5 గురు అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

అల్జీరియా - మొరాకో సరిహద్దుల్లో (ప్రశాంతత

అల్జీర్స్, నవంబరు 4: నేడు అల్జీరియా మొరాకో (ప్రాంతంలో అంతా (ప్రశాంతంగా ఉన్నట్టు అల్జీర్స్‌కు అందిన తాజావార్తలు తెల్పుతున్నాయి.

సరిహద్దు పరిస్థితిని గురించి అల్జీరియా అధికారులు ఏమాటా చెప్పకుండా మౌనం వహించారు. తమ వ్యాఖ్యానాలవల్ల యుద్ధ విరమణ ఒప్పందానికి విఘాతం కలుగవచ్చునని వారంటున్నారు.

కాని నిన్న మధ్యాహ్నం 12½ గంటలకు (స్థానిక కాలం) కాల్పులు ఆగిపోయాయని, తమకు తెలిసినంతవరకు అప్పటినుండి పరిస్థితి (ప్రశాంతంగానే ఉన్నదని నేడు సమాచారశాఖ (ప్రతినిధి ఒకరు తెల్పారు.

వేరియబుల్ టిప్ ట్రైడ్‌నెస్‌ను త్రగించును
ప్రత్యేకమైన నిర్మాణము టైర్ బర్నును త్రగించును
ఎక్కువమైళ్ళు నడచును, తక్కువఖర్చులో రిట్రేడింగ్‌కు సహాయపడును

మేన్స్‌ఫీల్డ్

హై-బార్ మరియు మల్టి-మైలర్ టైర్‌లు

ట్రక్ మరియు బస్ కొరకు

MRF

మద్రాస్ రబ్బర్ ఫ్యాక్టరీ లిమిటెడ్

(మేన్స్‌ఫీల్డ్ టైర్ అండ్ రబ్బర్ కంపెనీ, యు.ఎస్.ఎ. యొక్క సహకారముతో—

టైర్-నిర్మాణములో 50 సంవత్సరముల అనుభవము)

హైదరాబాదీయులు

మౌలాలీ బహుళార్థ కారాగారం నిర్మాణం

న్యాయశాఖామంత్రి సంతృప్తి

హైదరాబాద్, నవంబర్ 4: నగరకేంద్రము, కొత్తపేట మధ్యలో ప్రారంభించే ఉద్దేశ్యముతో మౌలాలీలో బహుళార్థ కారాగారం త్వరలో అభివృద్ధి చేయబడ్డాయి.

ప్రస్తుతము యా జైళ్ళలో ఖైదీలు సుమారు 20 మంది ఖైదీలు ఇక్కడ వున్నారు. వచ్చే ఏప్రిల్ నెలలో మంచిపనికి పంపబడుతారు.

ఈ జైళ్లను పై పరిశీలించే ఎమిలక్షము అట ఏ శాఖవారు 150 ఎకరాలు ఇచ్చినట్లు, వారాలీ, మునిగాలలో బహిరంగజైళ్ళు నిర్మించనున్నట్లు కనుగొని వున్నదని న్యాయశాఖమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు చెప్పారు. రు 7 లక్షలు ఖర్చుపెట్టి అనంతపురంజైల్లో వ్యవసాయక్షేత్రమును ప్రారంభించబడలచి. ట్లు కూడా తెలియజేశారు

పట్టణంపేరు మార్పు

హైదరాబాద్, నవంబరు 5: పట్టణంలో వనపర్తిపట్టణం పేరును లక్షణం "మంచి పట్టణం"గా మార్చాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మూరారు పుత్రర్చుచేశారు.

రెడ్‌క్రాస్ శతవార్షికోత్సవం

హైదరాబాద్, నవంబరు 4: ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నవంబరు 10 వ తేదీ మధ్యాహ్నం 3-30 కు కవాల్ మైదానంలో రెడ్‌క్రాస్ శతవార్షికోత్సవమును ప్రారంభిస్తారు. గవర్నరు శ్రీ నగేష్ అధ్యక్షత వహిస్తారు.

అఖిల భారత కాంగ్రెస్ మహాసభ

జయపూర్, నవంబరు 4: 1964జనవరి 7,8,9,10తారీఖులలో అఖిలభారత కాంగ్రెస్ మహాసభ ఒరిస్సా రాష్ట్రంలో భువనేశ్వర్‌లో జరగగలదని తెలియవస్తున్నది.

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ దామోదరం సంజీవయ్య నవంబరు 2-న జైపూర్ విమానాశ్రయంలో దిగగానే ఆహ్వానసంఘంవారు ఘనమైన స్వాగతమిచ్చారు.

కాంగ్రెస్ అంటే గౌరవం క్షీణిస్తున్నది

ఒయవూర్, నవంబరు 4: స్వాతంత్ర్యోద్యమంలో కాంగ్రెసు త్యాగాలు చేసినందువల్ల కాంగ్రెసు పట్ల గౌరవాభిమానాలు కలిగివుండాలనే భావం ప్రజలలో రానురాను తగ్గుతున్నదని ఉపఎన్నికల్లో కాంగ్రెసుకు లభించిన పరాయాలకు కారణాలను వివరిస్తూ సందా సంఘం చెప్పడిచేసింది.

కొత్తతరం వోటర్లు ఇదివరలో వలె కాంగ్రెసు గత చరిత్రను చూసి చలించటంలేదని, దేశ సాంఘిక ఆర్థిక సమస్యలను పరిష్కరించటంలో కాంగ్రెసు సాధించిన విజయాలనుబట్టి కాంగ్రెసు కృషిని అంచనా వేసుకుంటున్నారనీ సందా సంఘం తెల్పింది.

దానంగావచ్చిన గ్రామాల అభివృద్ధికి సంఘం

కేంద్రప్రభుత్వానికి మహాసభ సిఫార్సు

న్యూఢిల్లీ, నవంబరు 4: భూదానోద్యమంలో దానంగా లభించిన గ్రామాలను, భూములను అభివృద్ధి పరచేందుకు ఒక సంస్థను నియమించాలని నిన్న ఇక్కడ సమావేశమైన ఒకమహాసభ కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది.

ప్రణాళికాసంఘం ఏర్పాటుచేసిన ఈ మహాసభకు శ్రీ జయప్రకాశ్‌నారాయణ్, ప్రణాళికా సంఘం సభ్యులు, శ్రీ ఎస్. కె. డే, రాష్ట్రప్రతినిధులు హాజరయ్యారు.

ఇంతవరకు గ్రామదానాలకు సంబంధించిన శాసనాన్ని తయారుచేయుని రాష్ట్రాలు వీలైనంతత్వరలో అట్టి శాసనాన్ని రూపొందించాలని మహాసభ సూచించింది.

ఇందునిమిత్తం వెంటనే తగుచర్యలు తీసుకోవలసిందిగా ప్రణాళికాసంఘం ముఖ్యమంత్రులను కోరుతుంది.

దానంగా లభించిన గ్రామాలలో ప్రజల సాంఘిక ఆర్థిక పరిస్థితిని గూర్చి సమగ్రమైన సమాచారం సేకరించడానికి వీరి రాష్ట్రాలలో ఇలాంటి గ్రామాల విషయమై శీఘ్రగతిని సర్వే జరిపించాలనికూడా మహాసభ సిఫార్సు చేసింది.

ఈ లోగా పన్నెండు జిల్లాలను ఎన్నుకుని సమారు రెండు సంవత్సరాలపాటు వాటిలో గ్రామదానోద్యమాన్ని బాగా అభివృద్ధి పరచాలని సూచించటమైనది.

ప్రభుత్వ భూమును భూవసతిలేని కర్షకులకు పంచిపెట్టటం మాని, వాటిని దానం చేయబడిన గ్రామాలకు అప్పగించాలనికూడా సూచించటం జరిగింది.

గ్రామదానోద్యమంతోపాటు, భూదాన కార్యక్రమాన్ని విస్తృతం చెయ్యటం అవసరమనికూడా మహాసభ నొక్కి చెప్పింది.

భూదానోద్యమంలో లభించిన 27½ లక్షల ఎకరాల భూమిలో 10 లక్షల ఎకరాలకుపైగా అప్పజెప్పి పంచిపెట్టటం జరిగిందని మహాసభలో తెలియజేశారు. మిగతాభూమికూడా తృతీయ ప్రణాళిక అంతమయ్యేలోగా పంచిపెట్టడానికి గట్టిగా కృషిచెయ్యటం అవసరమని భావించారు.

భూదాన పట్టాలలో ప్రత్యేక ఏర్పాట్లు ఉన్నపట్టాలను సరిచూడటంలో ఆలస్యం జరుగుతోందన్నభావం సర్వత్రా వ్యక్తమైంది. భూమిలేని కర్షకులకు భూమిని పంచిపెట్టి, స్థిరపరచే కార్యక్రమాన్ని శీఘ్రంగా కొనసాగించడానికి ప్రత్యేక ఉద్యమం నిర్వహించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలను అర్థించటమైనది.

లోతు సముద్రాల్లో చేపలవేట

అమెరికన్ సహకారంతో కార్పొరేషన్ ఏర్పాటు

హైదరాబాద్, నవంబర్ 4. అమెరికన్ కంపెనీ సహకారంతో విశాఖపట్నంలో లోతుసముద్రాలలో చేపలు పట్టే కార్పొరేషన్ ఏర్పడనున్నదని వ్యవసాయమంత్రి శ్రీ ఏ. బలరామ రెడ్డి చెప్పడించారు. కొంతకాలం క్రిందట ఆ అమెరికన్ ప్రతినిధుల బృందం ఒకటి ఇల్లాంటి కార్పొరేషన్ ఏర్పాటుకుగల అవకాశాలను పరిశీలించడానికి ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించినట్లు, 700 మైళ్ళ కోస్తాగల ఆంధ్రప్రదేశ్‌లో మత్స్యపరిశ్రమకు మంచి అవకాశాలు వున్నవని వారు భావించినట్లు మంత్రి తెలియజేశారు.

అమెరికన్ కంపెనీ ఒకటి భారతదేశంలో లోతు సముద్రాల్లో చేపలపట్టే కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయవలసిన్నట్లు తెలుస్తున్నది. ఆ కార్పొరేషన్‌ను విశాఖపట్నంలో ఏర్పాటు చేయాలని భారత ప్రభుత్వాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము కోరింది. కార్పొరేషన్ ఏర్పడినప్పుడు రాష్ట్రప్రభుత్వము అవసరమైన ధనము పెట్టుబడిపెట్టి వాటాదారుగా వుండదలచింది.

రు 56 లక్షలు ఖర్చుయ్యే కోసీమ మత్స్యపరిశ్రమాభివృద్ధి పథకము అమలుకు కేంద్రము రు 5 లక్షలు మంజూరు చేసినట్లు వ్యవసాయమంత్రి వెల్లడించారు.

నెహ్రూతో షంసుద్దీన్ సమాలోచనలు

పాకిస్తానీల చర్యలవల్ల ఏర్పడిన పరిస్థితిపై చర్చ

జైపూర్, నవంబర్ 4: కాశ్మీర్ ప్రధాని శ్రీ షంసుద్దీన్ నేడు ఇక్కడ ప్రధాని శ్రీ నెహ్రూతో కలుసుకుని ఒకగంటసేపు సమాలోచనలు జరిపారు.

యుద్ధ విరమణరేఖ పొడవునా పాకిస్తానీలు సాగిస్తున్న కార్యకలాపాల దృష్ట్యా కాశ్మీర్‌లో నెలకొన్న పరిస్థితిని ఆయన శ్రీ నెహ్రూకు వివరించారని తెలిసింది.

బక్షీగులాం మహమ్మద్ వద్దనుంచి తమ నాయకత్వం స్వీకరించిన తరువాత రాష్ట్రంలో ఏర్పడిన రాజకీయ పరిస్థితిగూర్చి ఆయన శ్రీ నెహ్రూకు తమ అంచనాలను తెల్పారని కూడా తెలియవచ్చింది.

శ్రీ షంసుద్దీన్ రేపు ఇక్కడనుంచి ఢిల్లీ వెడతారు. అక్కడ రెండురోజులపాటు ఉండి శ్రీనగర్‌కు తిరిగివెడతారు.

జలుబు మరియు జ్వరచిహ్నములనుంచి సత్వర, మరియు పూర్తి నివారణకు

'ఆస్ప్రో'

అడుగుకు తొలిరిమ్మం కనబడగానే 'ఆస్ప్రో' వేసుకోండి. తలనొప్పి, పంటినొప్పి, వెన్నుపోటు, మహిళలనొప్పులు, గొంతునొప్పి, నరములవ్యాధి, తలిరు నొప్పులు, దాతలకు కూడా 'ఆస్ప్రో' మాని లేకుండా, తప్పకుండా నివారిస్తుంది.

'ఆస్ప్రో'లో వున్న శక్తివంతమైన పెనిసిలిన్ కారు, నిరపాయముగా గాలను నివారించుటకు మరొకటి లేదని వైద్యశాస్త్రము ధృవపరచినది. 'ఆస్ప్రో'లో చక్కని లేపనము కావడం మాంగ్గా, ప్రపంచమంతా లక్షలాది మంది బాధితులను సత్వర దారి పట్టించింది. నిత్యం వైద్యుడు ఉపయోగిస్తున్నాడు. 'ఆస్ప్రో'లో హానికరమైన లేపనాలు లేవు. గనుక ఎంతకాలమైన వేసుకోవచ్చును. 'ఆస్ప్రో' లక్షలాది మందికి కుటుంబ లేపనం.

ప్రపంచంలో అంతటనున్నంతగా అమ్ముడుపోతున్న జలుబువిరుగుడు లేపనం మరొకటి లేదు. ఎల్లప్పుడూ 'ఆస్ప్రో'ను దగ్గర వుంచుకోవలెను.

'ఆస్ప్రో'

అన్నిటికన్న సురక్షితమైనది, గుణకారి

నికోలస్‌వారి తయారు

నాణ్యతకు మరియు శుద్ధతకు మీకు గ్యారంటీ కలదు

A.G.158.TEL.

భారత్‌కు బ్రిటన్ ఆయుధ సహాయం ఆగదు

హైకమీషనర్ హామీ: పాక్ వ్యతిరేకతను ఖాతరు చెయ్యబోమని స్పష్టీకరణ

భువనేశ్వర్, నవంబరు 3: చైనీయుల దురాక్రమణను ఎదుర్కొనేందుకు భారతదేశానికి తమదేశం ఆయుధ సహాయం చేస్తూనే ఉంటుందనీ, పాకిస్తాన్‌లో ఇందుకు వ్యతిరేకత వ్యక్తమైనా ఈ కార్యక్రమం కొనసాగుతుందనీ మన దేశంలోని బ్రిటిష్ హైకమీషనర్ సర్ పాల్ గోర్ బూత్ నేడు ఇక్కడ హామీ ఇచ్చారు.

ఈ ఆయుధాలను పాకిస్తాన్‌మీద ప్రయోగించరాదని షరతుపెట్టి బ్రిటన్ భారతదేశానికి ఆయుధసహాయం చేస్తోందనీ, భారతదేశం అందుకు హామీ ఇచ్చిందని కూడ సర్ పాల్ విశాఖపట్నం గోష్ఠిలో తెలియజేశారు,

చైనీయుల దురాక్రమణను నవాలు చెయ్యడానికి భారతదేశానికి బ్రిటన్ ఇస్తున్న ఆయుధ సహాయంపై పాకిస్తాన్ చేస్తున్న విమర్శను గూర్చి ప్రశ్నించగా బ్రిటిష్ హైకమీషనర్ ఈ సంగతి చెప్పారు.

చైనాకు బ్రిటన్ ఆరుసిమానాలు అమ్మినందుకు కొన్ని భారతీయ పత్రికలలో వచ్చిన విమర్శలను ఒక నిలేశారి తమ దృష్టికి తీసుకువచ్చారా, అని విలేకరులు విమానాలనీ, 'వ్రధానంగా' ప్రయాణికుల రవాణాకే ఉపయోగపడుతాయనీ, పైగా పౌరవిమానాలకు "అరుదుగా" మాత్రమే ఉపయోగించవచ్చునని సర్ పాల్ తెలియజేశారు అంతేకాక భారతదేశంలో అత్యవసర పరిస్థితి వెలుగొందకపూర్వమే చైనా ఈ విమానాలను కొన్నదనికూడా చెప్పారు.

చైనాతో చేసుకున్న కాంట్రాక్టును త్రోసిపుచ్చడానికి బ్రిటన్ అంత సుముఖంగా లేదనీ, అయితే ఈ కాసిని విమానాలు మినహా "మేము చైనాకు మరేమీ అమ్మలేద"నీ హైకమీషనర్ తెల్పారు.

కొరియా యుద్ధకాలంనుంచి చైనాకు ఆయుధాల విక్రయంపై విధించబడిన నిషేధాన్ని బ్రిటన్ పాటిస్తోందనీ, "గతసంవత్సరం చైనీయులు భారతదేశంమీద దురాక్రమణ జరిపినప్పుడు బ్రిటిష్ ఆయుధాలనే వాడలేద"నీ అన్నారు.

బ్రిటన్ చైనాతో యుద్ధం చెయ్యటం లేదని చెబుతూ "అయినప్పటికి మేము ఆదేశానికి అమ్మే సామగ్రుల విషయమై భారతదేశానికిలేని ఆందోళనను గుర్తించుకొనగలమని కూడా ఆయన హామీ ఇచ్చారు.

విదేశీ పెట్టుబడుల విషయంలో భారత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం "న్యాయసమ్మతం"గా ఉన్నదని ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ సర్‌పాల్ చెప్పారు. ప్రస్తుతం భారతదేశంలో లేయాకు, కాఫీతోటలలో పెట్టిన పెట్టుబడులతో సహా, మొత్తం సమారు రు 400 కోట్లు విలువగల బ్రిటిష్ పెట్టుబడులు ఉన్నాయనీ, ఇది దేశంలోని మొత్తం విదేశీ పెట్టుబడులలో మూడవ వంతు అనీ వివరించారు.

భారత ప్రభుత్వం అనుసరిస్తున్న ద్రవ్యవిధానంపట్ల బ్రిటిష్ పెట్టుబడిదారులకు దేనిపట్ల ఏమైనా ఉన్నదా? అని ప్రశ్నించగా వారికి ప్రత్యేకంగా చెప్పుకోతగ్గ ఇబ్బంది ఏదైనా ఉన్నదని తాము భావించటంలేదని హైకమీషనర్ సమాధానం చెప్పారు.

ప్రత్యేక దీపావళి కానుక



సైజు 10½

నం. 345 బ్రైట్ క్రోమ్ కేస్ జ్యాయల్డు ... రు. 35

నం. 346 -do- వాటర్‌ప్రూఫ్ రు. 38

పాకింగ్ & పోస్టేజి రు. 2/- అదనము.

ఇతర పలు రకములైన గడియారములకు, క్లాక్కులకు ఉచిత బొమ్మల క్యాటలాగునకు వ్రాయండి. వీటెంట్లు కావలెను.

INDO SWISS CORPORATION,
229, Masjid Bunder Road,
BOMBAY-3. BR



తెలంగాణాలో జిల్లా కొక సమగ్ర పారిశ్రామికవాడ

3 వ ప్రణాళికాకాలంలోనే ఏర్పాటు: పరిశ్రమల డైరెక్టర్ శ్రీ ఓట్స్ వెల్లడి

(స్వకీయ విలేఖరి)

వరంగల్, నవంబర్ 4: తృతీయ పంచవర్ష ప్రణాళికాకాలంలో జిల్లాకు ఒకటి చొప్పున తెలంగాణాప్రాంతములో రు 104 లక్షల ఖర్చుతో 10 సమగ్రమైన పారిశ్రామికవాడలు నెలకొల్పబడుతవి. అని వాణిజ్యపరిశ్రమల శాఖ డైరెక్టరు శ్రీ ఓట్స్ నిన్న ఇక్కడ చెప్పారు.

'ఆంధ్రపత్రిక' విలేఖరికి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో శ్రీ ఓట్స్ ఇంకా యిలా చెప్పారు: నిర్మాణకార్యత కారణంగా రాష్ట్రం ప్రభుత్వము ప్రస్తుతము గ్రామీణ పారిశ్రామికవాడల పథకము అమలును చేపట్టడములేదు.

వరంగల్ పారిశ్రామికవాడ తాలూకు పారిశ్రామిక వేత్తలు ముడిపదార్థాల దుర్వినియోగం చేస్తున్నారని పుకార్లు బయలుదేరాయి. కాని పారిశ్రామిక వాడలోని 'యూనిట్లు', రాష్ట్రములోని యితర పారిశ్రామికవాడల పక్షనే పనిచేస్తున్నవని 'పారిశ్రామిక వాడలోని మొత్తము 26 యూనిట్లలో 16'యూనిట్లు' సంతృప్తికరంగా పనిచేస్తున్నవి.

పారిశ్రామిక వేత్తలకు ముడిపదార్థాలు, బుణాలు మంజూరు చేయడములో ఆలస్యము జరుగుతున్నమాట వాస్తవమే. పారిశ్రామిక వేత్తలకు బుణాలు ఇవ్వడంలో అలసత్వముజరుగకుండా చూచే నిమిత్తము ప్రస్తుతపు పద్ధతిని సవరించే ప్రతిపాదనను పారిశ్రామికాభివృద్ధి సంస్థ పరిశీలిస్తున్నది.

పారిశ్రామికవేత్తలు, ఆసక్తి వున్నవారు ముందుకువస్తే, తృతీయ పంచవర్ష ప్రణాళికా కాలంలోపే సహాయం పొందడంలో కొన్ని పారిశ్రామికవాడలుకూడా ఏర్పడవచ్చు."

బట్టల మీద బూడి పడిందా? బూడిని పోగొట్టుటకు మీరు వాడవలసిన సబ్బు రులక్



వర్షాకాలములో కాగ్రు పెరుగుతూ బురద పిల్లలను చిమ్మి మీసొగసైన దుస్తులను పాడుచేస్తాయి. మీ దుస్తులను రులక్ సబ్బు నీళ్లలో నుంచి దుద్దుతే మరకలుపోయి మళ్లీ శుభ్రంగా తయారవుతాయి. రులక్ ఉతుకు సబ్బుయొక్క మరుగు బట్టలను బాగుగా శుభ్రపరుస్తుంది. కనుక బట్టలు ఎప్పటివలె సొగసుగాతీంటాయి. రులక్ సబ్బుతో బట్టలను త్వరగా ఉతుకుతో వచ్చును, చాల బట్టలను ఉతుకుకోవచ్చును

రులక్ మరికిని తీసివేయును

రులక్ బట్టలను తెల్లగా మెరిసేలా, ఎక్కువ ప్రకాశవంతముగా చేయును.

గోద్రెజ్ వారి తయారు

CBCZ-1 TEL

Printed and published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radhakrishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor: S. Sambhu Prasad. Phone: Madras 22244 & 21747 Hyderabad: 42703

2003 బహుమతులు!

చాలా సులభం! ఉషారుగా వుంటుంది! సరదాగా వుంటుంది!



మొదటి బహుమతి

మీకు యిష్టమైన ఏ హాల్ స్టేషన్‌కైనా వెళ్ళి గడుపుటకు యిద్దరి కయ్యే ఖర్చు, విమాన చార్జీలుగాక, ఇరువురి జేబు ఖర్చుకు 500/- రూ. యిచ్చెదరు.

మరియు అల్విన్ 6.1 మి॥ అ॥ రెఫ్రిజిరేటర్; ఫిలిప్స్ మెయిస్ట్రో రేడియో; బెంగాల్ పాటరీస్ డిన్నర్ సెట్టు; కీ యివ్వక్కరలేని ఒమేగా చేతి గడియారం; ఒక కెటిల్, జంట హాట్ ప్లేట్లతో సహా ఓ క్లీర్టన్ ఎలక్ట్రిక్ కుకింగ్ రేంజ్; నాలుగు 56" స్వీప్ ఇండియా సీలింగ్ పంకాలు.

లేదా రూ. 10,000 రొక్కం



రెండవ బహుమతి

హామిల్టన్ రెఫ్రిజిరేటర్; కీ యివ్వక్కరలేని ఒమేగా చేతి గడియారం; ఒక 56" స్వీప్ ఇండియా సీలింగ్ పంకా; హి.మా.వా. 5 లా/ప్లే రికార్డులు, రికార్డు ప్లేయరుతో కలిసివున్న ట్రాన్సిస్టర్ రేడియో; ఉషా కుట్టు మెషీన్ (టేబిల్ మోడల్); బెంగాల్ పాటరీస్ టీ సెట్; గ్రాడెజ్ స్టీల్ అల్మయిరా.

లేదా రూ. 4,000 రొక్కం



మూడవ బహుమతి

ఫిలిప్స్ ఫిలెట్టినా రేడియో; క్లీర్టన్ ఎలక్ట్రిక్ గోడ గడియారం (12" వ్యాసం); ఇంపీరియల్ ఎలక్ట్రిక్ ఇస్త్రీపెట్టె; రాలీ సైకిల్; ఉషా కుట్టు మెషీన్; సిగరెట్ లైటర్.

లేదా రూ. 1,000 రొక్కం

ఇవిగాక 2,000 యోగ్యతా బహుమతులున్నాయి

ఓ టార్చిని కొనండి — ఎవరెడి టార్చి పోటీలో నేడే పాల్గొనండి!

JWTUC.1251 కడపటి తేది 15 నవంబరువరకు పొడిగింపబడింది.

ఎంట్రీ ఫారాలు 'ఎవరెడి' డీలర్లందరివద్ద లభిస్తాయి